



ESTD: 1999
www.voodayam.com

# వుదయం

వరంగల్ | 12-06-2026 శుక్రవారం | సంపుటి : 11 | సంచిక : 349 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Warangal , Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Guntur | Follow us on






## విద్య, వైద్యమే దేశానికి బలమైన పునాది

### కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనా వివరించిన సీఎం
### ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మిస్తున్నామని వెల్లడి





**న్యూఢిల్లీ, జూన్ 11 (ఎఎంఎస్) :**

దేశ అభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాదని నీతి ఆయోగ్ సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను నీతి ఆయోగ్ లో ఆయన వివరించారు. విద్యా విప్లవం, నైపుణ్యాభివృద్ధి, ప్రపంచ స్థాయి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి అవసరమని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం చెబుతున్న వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని సాధించాలన్నా, దేశంలోని ప్రతి విద్యార్థికి, పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని చెప్పారు.

గురువారం రాష్ట్రపతి భవన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధేనని గుర్తు చేశారు. ప్రజలను ఆర్థిక శక్తులుగా, దేశ నిర్మాతలుగా తీర్చిదిద్దడంలో విద్య, ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తాయని సీఎం చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం 2024లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (SEEEPC)లో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయని సీఎం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3.55 కోట్ల మంది, 242 కులాలకు చెందిన ప్రజల వివరాలను సేకరించిన ఈ సర్వేలో పైసలు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తున్న ముఖ్యమైన అంశంగా తేలిందని చెప్పారు. అందుకే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య అందించడం ద్వారా మాత్రమే వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించవచ్చని స్పష్టం చేశారు.

**తెలంగాణలో విద్యా-నైపుణ్యాభివృద్ధి విప్లవం**

విద్యాశాఖను తన వద్దే ఉంచుకోవడానికి కారణం విద్యపై తనకు ఉన్న నమ్మకమేనని సీఎం రేవంత్ రెడ్డి నొక్కి చెప్పారు. గడచిన 75 ఏండ్లలో మనమంతా ఉచిత విద్య అందించేందుకు ప్రయత్నం చేశామని, కానీ నాణ్యమైన విద్యను అందించడం మనకు ఒక సవాలుగా మారిందన్నారు. అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టిందన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ తరగతులు, ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్, పాఠశాల బస్సులు, క్రీడా సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందిస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో చదివే అవకాశం కల్పిస్తున్నామని వివరించారు.

తమ ప్రభుత్వం నిర్మించే యంగ్ ఇండియా స్కూల్స్ కులాల మధ్య గోడలు కూల్చివేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. సమాజంలో సమానత్వం పెంపొందించేందుకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకోవడం, కలిసి జీవించడం ద్వారా కుల వివక్ష తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కాగా, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మిస్తున్నామని వెల్లడించారు. దేశంలో ఏ రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి అయినా... అధికారులైనా తమ రాష్ట్రంలోని యంగ్ ఇండియా స్కూల్స్ చూడాలంటే తాము సంతోషంగా చూపిస్తామని చెప్పారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) యుగంలో యువతకు కొత్త నైపుణ్యాలు అవసరమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తయారీ రంగం, సేవారంగాల్లో భారీ ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్వే, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

యువతకు ప్రపంచ స్థాయి శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రముఖ పారిశ్రామికవేత్తలు ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు ఈ యూనివర్సిటీ నిర్వహణలో భాగస్వాములుగా ఉన్నారని వివరించారు.

## ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం

**హైదరాబాద్,జూన్ 11 (వుదయం) :**



రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్& రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిధిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిధిలావస్థాలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు.

## అత్యంత తీవ్రమైన దాడులు

**వాషింగ్టన్:**



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరుకున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంతర్జాతీయంగా పెను సంచలనం సృష్టించే హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్‌పై అమెరికా సేనలు ఈ రాత్రికి భీకర దాడులు చేయబోతున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు తన అధికారిక సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్' వేదికగా ఒక పోస్ట్ చేస్తూ.. ఇరాన్ రక్షణ రంగాన్ని నాశనం చేయడమే లక్ష్యంగా ఈ రోజు రాత్రి అత్యంత తీవ్రమైన దాడులు ఉంటాయని ప్రకటించారు. రక్షణ వ్యవస్థలన్నీ క్లోజ్.. తదుపరి లక్ష్యం చమురు నిల్వలే! ఇరాన్‌కు చెందిన కీలక సైనిక స్థావరాలు ఇప్పటికే అమెరికా దాడుల్లో కుప్పకూలాయని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. "ఇరాన్ నౌకాదళం, వాయుసేన, రాడార్ వ్యవస్థలు, క్షిపణి నిరోధక శ్రేణులతో పాటు ఆ దేశ రక్షణ రంగానికి చెందిన అన్ని కీలక వ్యవస్థలు ఇప్పటికే పూర్తిగా నాశనమయ్యాయి" అని ట్రంప్ ప్రకటించారు. అంతటితో ఆగకుండా, తదుపరి వ్యూహాన్ని కూడా ఆయన బహిర్గతం చేశారు. సమీప భవిష్యత్తులో ఇరాన్‌కు వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన 'ఖర్గ్ ద్వీపాన్ని' మరియు అక్కడి చమురు మౌలిక సదుపాయాలను అమెరికా తన ఆధీనంలోకి తీసుకోబోతోందని హెచ్చరించారు. తద్వారా ఆయా అంతర్జాతీయ చమురు మార్కెట్లపై అమెరికా పూర్తి నియంత్రణ సాధిస్తుందని స్పష్టం చేశారు. 'వెనిజులా' తరహా వ్యూహమే ఇక్కడ కూడా.. గతంలో వెనిజులా విషయంలో అమెరికా అవలంబించిన కఠినమైన ఆర్థిక, రాజకీయ మరియు సైనిక వ్యూహాలనే ఇప్పుడు ఇరాన్ పైనా ప్రయోగించబోతున్నట్లు ట్రంప్ పరోక్షంగా సూచించారు.

## 'ఇండియా' కూటమి బలోపేతం

**ఢిల్లీ:**



పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కాబోతోందంటూ వస్తున్న కథనాలను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండించింది. అవన్నీ కేవలం పుకార్లేనని, వాటిలో ఎలాంటి నిజం లేదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు. దిల్లీలో జరిగిన పార్టీ అగ్రనేతల కీలక సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తాజా భేటీలో కేవలం 'ఇండియా' కూటమిని మరింత బలోపేతం చేయడంపైనే చర్చలు సాగాయని వివరించారు.

'ఓటు చోరీసీటు చోరీ' డబుల్ ఇంజిన్ సర్కార్: జైరాం రమేశ్ ధ్వజం

ఇతర పార్టీలకు చెందిన ఎంపీలతో రాజీనామాలు చేయించి, బలవంతంగా భాజపాలో చేర్చుకోవడం 'సీట్ల చోరీ' కిందకే వస్తుందని కేసీ వేణుగోపాల్ విమర్శించారు. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి నామినేషన్‌ను కావాలనే తిరస్కరించి, భాజపా మద్దతు ఉన్న అభ్యర్థి నామినేషన్‌ను అంగీకరించడం దేశంలో ప్రజాస్వామ్య దుస్థితికి అద్దం పడుతోందని మండిపడ్డారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ తీవ్రంగా స్పందిస్తూ...

"దేశంలో ప్రజాస్వామ్యానికి 'ఓటు చోరీ', 'సీటు చోరీ' అనే మోదీ ప్రభుత్వ డబుల్ ఇంజిన్ విధానం అత్యంత ప్రమాదకరంగా మారింది" అని వ్యాఖ్యానించారు.

మోదీ ప్రభుత్వ వైఫల్యాలపై దేశవ్యాప్త పోరాటం

దేశ ఆర్థిక దుస్థితి, అదుపు తప్పిన ధరల పెరుగుదల, దేశాన్ని కుదిపేస్తున్న పరీక్షల సంక్షోభం (పేపర్ లీకేజీలు) వంటి అన్ని సమస్యలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీయే బాధ్యత వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ వైఫల్యాలపై జూన్ నెలాఖరు నుంచి దేశవ్యాప్తంగా మరియు రాష్ట్రాల స్థాయిలో 23 నెలల పాటు సుదీర్ఘ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కేసీ వేణుగోపాల్ ప్రకటించారు.

అంతకుముందు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితరులు పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌ఛార్జిలు, రాష్ట్రాల అధ్యక్షులతో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కేవలం అధికార పక్షంపై రాజకీయ పోరాటమే కాకుండా.. దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయాన్ని కాపాడటం కాంగ్రెస్ ప్రాథమిక బాధ్యతని అగ్రనేతలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

సుప్రీంకోర్టుకు చేరిన రాజ్యసభ నామినేషన్ రద్దు వివాదం

మధ్యప్రదేశ్‌లో తన రాజ్యసభ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ కాంగ్రెస్ సీనియర్ నేత మీనాక్షి నటరాజన్ గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, ఎన్నికల ప్రక్రియ మధ్యలో ఉండగా ఈ పిటిషన్‌ను ఎలా విచారించాలంటూ సర్వోన్నత న్యాయస్థానం ప్రాథమికంగా ప్రశ్నించింది.












# గ్రేటర్ హైదరాబాద్



## లాకప్ డెత్ కలకలం: అధికారుల నిర్లక్ష్యమే కారణం.. దళిత, మైనార్టీ ప్రజా సంఘాల మండిపాటు



**వికారాబాద్ జూన్ 11 (వుదయం బ్యూరో)**

కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన జంట హత్యల కేసులో నిందితురాలిగా ఉన్న కరీమాబేగం, పోలీస్ కస్టడీలో ఉండగానే ఆత్మహత్యకు పాల్పడి మరణించడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై దళిత, మైనార్టీ ప్రజా సంఘాలు తీవ్ర స్థాయిలో మండిపడ్డాయి. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఈ మరణం సంభవించిందని ఆరోపిస్తూ వారు సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రజా సంఘాల ప్రధాన డిమాండ్లు:అధికారుల బాధ్యతారాహిత్యం:నిందితురాలు పోలీస్ కస్టడీలో సురక్షితంగా ఉండాల్సిన బాధ్యత పోలీసులదే. ఆమె ఆత్మహత్య చేసుకోవడం పోలీసు వ్యవస్థలోని లోపాలను, విధి నిర్వహణలో వారు ప్రదర్శించిన నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతుందని ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. కఠిన చర్యలు: ఘటన జరిగిన వెంటనే కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయడం సరిపోదని, దీనికి పరోక్షంగా బాధ్యులైన ఉన్నతాధికారులపై కూడా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.న్యాయం జరగాలి: కరీమాబేగం మరణంపై సమగ్రమైన విచారణ జరిపి, ఆమె కుటుంబానికి తగిన న్యాయం చేయాలని కోరారు. హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు: ఒకవేళ తమ డిమాండ్లను ప్రభుత్వం, పోలీస్ ఉన్నతాధికారులు పట్టించుకోకపోతే, మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.పాల్గొన్న నాయకులు:ఈ ఆందోళన కార్యక్రమం మరియు మీడియా సమావేశంలో పలు ప్రజా సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు:కే శ్రీనివాస్ (జిల్లా ప్రధాన కార్యదర్శి, సిఐటియు) అబ్దుల్ వాహబ్ (రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ స్టేట్ మైనార్టీ హక్కుల పోరాట సమితి)గోపి రజక (రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ రిజర్వేషన్ రజక సంఘం)*కే చంద్రయ్య (జిల్లా అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి)సాధిఖ్ (తాండూర్ ఇంచార్జ్) గుమ్మడి రత్నం (కెవిఎస్‌పిఎస్ నాయకులు) మరియు ఇతర సంఘాల ప్రతినిధులు. పోలీస్ కస్టడీలో ఇలాంటి ఘటనలు జరగడం పట్ల స్థానికంగా ప్రజలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయి విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని కోరుతున్నారు.

## గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి ఎస్ఎఫ్ఐ డిమాండ్



**- ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల విక్రయాలను సీజ్ చేయాలని విజ్ఞప్తి**

**చేవెళ్ల, జూన్ 11(వుదయం)**

మొయినాబాద్ మండల పరిధిలోని గుర్తింపు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంల విక్రయాలను నిలిపివేసి సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఎస్ఎఫ్ఐ నాయకులు మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ)కు వినతిపత్రం సమర్పించారు. విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ2009) నిబంధనలను అన్ని పాఠశాలలు కచ్చితంగా అమలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా చరణ్ గౌడ్ మాట్లాడుతూ... ప్రభుత్వ అనుమతులు లేకుండా పాఠశాలలను నిర్వహించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనని విమర్శించారు.గుర్తింపు లేని పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థులు తమ వద్ద నుంచే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు కొనుగోలు చేయాలని ఒత్తిడి తెస్తున్నాయని ఆరోపించారు. దీంతో తల్లిదండ్రులపై భారీ ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు మార్కెట్‌లో ఎక్కడైనా తమకు నచ్చిన చోట విద్యా సామగ్రి కొనుగోలు చేసుకునే స్వేచ్ఛ ఉండాలని పేర్కొన్నారు.విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక హక్కుగా చూడాలని, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకుని విద్యా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్‌తో పాటు మండల నాయకులు వికాస్, నవీన్, అభి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్, జూన్ 11 ,(వుదయం ప్రతినిధి ),**

టీపీసీసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ సభ్యులు సుధీర్ రెడ్డి, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం, రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ అజయ్ రాజు, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు,నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి పునర్జన్ ఫౌండేషన్ చైర్మన్, ప్రగతినగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొమ్మ వెంకటేశ్వర్ రెడ్డి (తాతిరెడ్డి ), ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి,వరగాని వాసు
నియోజకవర్గ ముఖ్య నాయకులు,డివిజన్ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి కేక్ కట్ చేయించి, శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి



**- దుబ్బాక నియోజకవర్గంలో ₹5.94 కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**- మల్లన్న సాగర్ కెనాల్స్, గోదాముల నిర్మాణానికి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి**

**సిద్దిపేట, జూన్ 11 (వుదయం బ్యూరో)**

అక్బర్ పేటభూంపల్లి మండల కేంద్రంలోని రామలింగేశ్వర ఫంక్షన్ హాల్‌లో దుబ్బాక నియోజకవర్గ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గురువారం పంపిణీ చేశారు. దుబ్బాక, మిరుదొడ్డి, రాయపోల్, తొగుట, దౌల్తాబాద్, అక్బర్ పేటభూంపల్లి మండలాలకు చెందిన 594 మంది లబ్ధిదారులకు ₹5,94,68,904 విలువైన చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను నిబద్ధతతో అమలు చేస్తోంది. జిల్లాకు 10 వేల ఇళ్లు మంజూరవగా, 80% గ్రౌండింగ్ పూర్తయింది. 5 వేల ఇళ్లకు స్లాప్‌లు పడ్డాయి. ఈ ఏడాది కూడా మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తాం అన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం విద్యుత్ శాఖకు ₹158 కోట్లు, మహిళల ఉచిత బస్సు ప్రయాణాల కోసం ఆర్టీసీకి ₹300 కోట్లు ప్రభుత్వం చెల్లించింది. జిల్లాలో 45 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశాం. ప్రతి కార్డుదారునికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమాను ₹10 లక్షలకు పెంచాం అని పేర్కొనారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించాం, త్వరలోనే కొత్త పింఛన్లు ఇస్తాం. స్కూల్ పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. ఉపాధి నైపుణ్యాల కోసం ₹4,000 కోట్లతో 56 కొత్త ఏటీసీలను ప్రారంభించాం. ఇక్కడ అంతర్జాతీయ స్థాయి ఉద్యోగాల కోసం శిక్షణ ఇస్తారు. ఈ సీజన్‌లో 30% వరి ధాన్యం అదనంగా పండటం వల్ల కొనుగోలులో కొంత జాప్యం జరిగింది. రైతులు అధైర్య పడొద్దు, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం. ఎరువుల కొరత లేదు అన్నారు. కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ పథకం దేశంలోనే గొప్ప కార్యక్రమమని కొనియాడారు.దుబ్బాక నియోజకవర్గంలో వరి ఎక్కువగా పండినందున గోదాముల నిర్మాణం చేపట్టాలని కోరారు.మల్లన్న సాగర్ మెయిన్ కెనాల్ పూర్తయిందని, సబ్ కెనాల్స్ భూసేకరణ బకాయిలను వెంటనే విడుదల చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ కోసం 27 ఎకరాలు కేటాయించామని, వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రం, మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సంగీత రవీందర్, ఆర్డీఓ సదానందం, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి నివేదిక బస్సు యాత్ర విజయవంతం

**- తిమ్మాజిపేట, తాడూరులో ఘన స్వాగతం**

**నాగర్ కర్నూల్ జూన్ 11 (వుదయం బ్యూరో)**

పార్లమెంట్ పరిధిలో ఎంపీ మల్లి రవి చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేదిక బస్సు యాత్ర, నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు విజయవంతంగా కొనసాగింది.గురు వారం తిమ్మాజిపేట మండల కేంద్రంలో ప్రారంభమైన యాత్రకు వందలాది కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, మండల ప్రజలు తరలివచ్చి ప్రచార రథానికి బ్రహ్మరథం పట్టారు. రెండో రోజు యాత్ర తాడూరు మండల కేంద్రంలో ఘనంగా సాగింది. తాడూరు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై బస్సు యాత్రకు అపూర్వ ఆదరణ తెలిపారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడమే ఈ బస్సు యాత్ర ముఖ్య ఉద్దేశమని నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, "నేను రాజకీయాల్లోకి వచ్చింది పదవుల కోసం కాదు, ప్రజా శ్రేయస్సు కోసం. నియోజకవర్గ ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించారు. దానికి నేను సర్వదా రుణపడి ఉంటాను. నియోజకవర్గ అభివృద్ధిలో ముందుంటాను" అని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీలేని రుణాలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, భూమిలేని నిరుపేదలకు రైతు ఆత్మీయ భరోసా, సన్నవడ్లకు బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, ఉచిత సన్న బియ్యం, నాగర్‌కర్నూల్ జిల్లాలో 550 పడకల ఆసుపత్రి ఏర్పాటు వంటి పథకాలను చేపట్టి అండగా నిలుస్తుందని వివరించారు.ప్రజల సంక్షేమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రెండు మండలాల ప్రజలు బస్సు యాత్రకు అందించిన ఆదరణ కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, సర్పంచ్ మల్లయ్య, మండల అధ్యక్షులు యార రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 4 వార్డ్ లో హైమాక్స్ లైట్లు ప్రారంభం



**జిన్నారం జూన్ 11 (వుదయం ప్రతినిధి)**

గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని 4 వార్డ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైటును వార్డ్ కౌన్సిలర్ మద్దూరి కార్తీక్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాత్రి వేళల్లో ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రణాళిక బద్ధంగా వార్డులో మౌలిక వసతులను కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ నంబర్ శివశంకర్, దేవా, స్థానిక నాయకులు వార్డు యువకులు ప్రజలు పాల్గొన్నారు.

## తుర్క చెరువును సుందరంగా అభివృద్ధి చేస్తాం:



**- బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

**బాచుపల్లి, జూన్ 11 ,(వుదయం ప్రతినిధి ),**

సిఎంసి నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ పరిధి బండారి లేఅవుట్, తుర్క చెరువు ప్రాంతాలలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రజా సమస్యలపై అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎస్ఎన్డిపి పనుల వంటి వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో వర్షం వచ్చిన ప్రతిసారి బండారి లేఔట్ లోని ప్రజలు వరద నీటి సమస్యతో భయాందోళనకు గురయ్యేవారని గత 12 ఏళ్ల కాలంలో ఎస్ఎన్డిపి పనుల ద్వారా వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేశామని
ఎస్ ఎన్ డి పి పనుల ద్వారా బండారి లేఔట్ లో వరద ముంపు తీవ్రతను తగ్గించామని, రానున్న రోజుల్లో కూడా ఎస్ ఎన్ డి పి ఫేస్ 2 పనులను త్వరిత గతిన పూర్తి చేసి వరద ముంపు సమస్యకు శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులతో కలసి తుర్క చెరువును సందర్శించిన ఎమ్మెల్యే చెరువులో మురుగునీరు కలవకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మురుగునీటిని బయటకు పంపించి వాకింగ్ ట్రాక్, పిల్లల కోసం ఆట సామాగ్రి తో పాటు చెరువును పూర్తిస్థాయిలో సుందరంగా అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సాబేర్ అలీ, ఇరిగేషన్ డీఈ నాయక్, ఈఈ సురేష్ బాబు, వాటర్ వర్క్స్ మేనేజర్ సౌమ్య, ఏఈ రవీంద్ర నాయక్, ఇంజనీరింగ్ ఏఈ ప్రవీణ్, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ జ్యోతి నరసింహారెడ్డి, చందు ముదిరాజ్, ఆగం రాజు, బాలాజీ నాయక్, గాజుల సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, సంక్షేమ సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి, డివిజన్ అధ్యక్షులు నరసింహారాజు, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రవి, పద్మావతి, లక్ష్మీ కుమారి, భారతి, శ్రీదేవి, మాన్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసిన జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీల జేఏసీ ప్రతినిధులు



**హైదరాబాద్: (వుదయం ప్రతినిధి)**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు అంశంపై హైదరాబాదులోని జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీల జేఏసీ నాయకులు గురువారం ప్రజాభవన్‌లో క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్, ఉప ముఖ్యమంత్రి Mallu Bhatti Vikramarkaను కలిశారు.
గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టులు స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని జేఏసీ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అవసరాన్ని, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను, అలాగే ఇటీవల ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు, సూచనలను వివరించారు. అదేవిధంగా, ఇటీవల జేఏసీ ప్రతినిధులతో మంత్రి Ponguleti Srinivasa Reddy, మీడియా అకాడమీ చైర్మన్ K. Srinivas Reddy, ఐఅండ్‌పీఆర్ కమిషనర్ ముకుంద రెడ్డితో జరిగిన సమావేశాల వివరాలను కూడా భట్టి విక్రమార్కకు తెలియజేశారు.
ఈ సందర్భంగా స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శుక్రవారం జరగనున్న క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని చర్చకు తీసుకువస్తామని సూచనప్రాయంగా తెలిపారు.

## ఓటరు జాబితా సవరణ, పార్టీ సభ్యత్వ నమోదుపై కార్యకర్తలకు త్వరలో శిక్షణ




మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి

**నాగర్ కర్నూల్ జూన్ 11 (వుదయం బ్యూరో)**

ఈ నెల 25 నుంచి ప్రారంభంకానున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం SIR, డిజిటల్ పద్ధతిలో చేపట్టనున్న పార్టీ సభ్యత్వ నమోదుపై BRS కార్యకర్తలకు త్వరలో ప్రత్యేక శిక్షణ నిర్వహిస్తామని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం నాడు జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ SIR ప్రక్రియలో BLAల విధులు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, కొత్త నమోదు, తొలగింపులపై కార్యకర్తలకు స్పష్టత ఇచ్చేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. శిక్షణ తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు.SIR ప్రక్రియ పూర్తయ్యే వరకు కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, శిక్షణకు తప్పనిసరిగా హాజరై పూర్తి అవగాహన పెంచుకోవాలని మర్రి జనార్ధన్ రెడ్డి సూచించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత: డిజిపి శిఖా గోయల్

**- సిద్దిపేటలో 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన సదస్సు**

**ఉచిత కంటి వైద్య శిబిరం - ప్రారంభం.. హెల్మెట్లు, మెడికల్ కిట్ల పంపిణీ**

**సిద్దిపేట/వుదయం బ్యూరో:**

రాష్ట్రంలో సాంప్రదాయ నేరాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళనకరమని తెలంగాణ రాష్ట్ర హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డిజిపి శిఖా గోయల్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సిద్దిపేట పోలీస్ కన్వెన్షన్ సెంటర్‌లో 'అరైవ్ అలైవ్' (Arrive Alive) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రోడ్డు భద్రతా అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి, , సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్, లతో కలిసి ఆమె ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని తెరిచారు. ఈ సందర్భంగా డిజిపి శిఖా గోయల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏడాదికి సగటున 800 హత్యలు జరుగుతుంటే, రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 8,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఇందులో ఎక్కువ ప్రమాదాలు గ్రామీణ రోడ్లపైనే జరుగుతున్నాయని తెలిపారు. అతివేగం, మద్యం మత్తులో వాహనాలు నడపడం, డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడటం అత్యంత ప్రమాదకరమన్నారు. హెల్మెట్ ధరించడమే కాకుండా, దాని స్ట్రాప్‌ను తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. అనంతరం సదస్సుకు వచ్చిన వారితో ముఖాముఖి మాట్లాడి, ట్రాఫిక్ నియమాలపై సందేహాలను నివృత్తి చేశారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల్లో సామాజిక అవగాహన కల్పించడం పోలీసుల బాధ్యత అని సీపీ రష్మి పెరుమాళ్ పేర్కొన్నారు. ఇటీవల మిట్టపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గుర్తు చేస్తూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. రోడ్డుపై ఎవరైనా స్పృహతప్పి పడిపోతే ప్రాణాలు కాపాడేందుకు వీలుగా ఈ సదస్సులో సీపీఆర్ విధానాన్ని ప్రాక్టికల్‌గా ప్రదర్శించి చూపించారు. సిద్దిపేటను ప్రమాద రహిత జిల్లాగా మార్చాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ వారం రోజుల పాటు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలను ప్రాధాన్యతగా చేపట్టామన్నారు. రోడ్డుపై ప్రమాదం జరిగినప్పుడు ఫోన్లలో వీడియోలు తీస్తూ సమయం వృథా చేయకుండా, వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించి బాధితులను కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ఉచిత కంటి అద్దాలు, మెడికల్ కిట్లు మరియు ద్విచక్ర వాహనదారులకు ఉచితంగా హెల్మెట్లను అధికారులు పంపిణీ చేశారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తామని అందరితో రోడ్డు భద్రతా ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కుషాల్కర్, అడిషనల్ డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.






**IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT HYDERABAD**
**O.S. No.1446 OF 2026**

**Between:**
**Kumari Komanduri Jayashree** D/O Late Komanduri Raghava Chary, Deceased (Mother Name: Komanduri Lakshmi) Sister aged 57 years occ: Nil, R/o. Block-39, Flat-2, 10-3-906, Opp Latest Lucky Bakery, Vijayanagar Colony, VTC: Hyderabad, Hyderabad, Telangana.
**...Plaintiffs**

**AND**

1. The Tahsildar, Asif Nagar Mandal, Hyderabad-500028, TG.
2. All concerned.
**...Defendants**

To,
ALL CONCERNED,
**....Defendant No.2**

PLEASE TAKE NOTICE that the above said Plaintiff has filed the above suit for Declaration of Legal Heir to declare the plaintiff as the legal heir of deceased **Smt. KOMANDURI LAKSHMI,** who died on 07-02-2020 and the same is stand posted to 23-06-2026, if anybody having any objection in the above suit, appear at 10:30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

***(BY ORDER OF THE COURT)***
Sd/-
**K. Praveena Reddy K. Ramlinga Reddy & Smt. K. Chaitanya Reddy Advocates**
**Office at H.No.2-2-1105/37/C/1, Street No.9, Tilak Nagar, New Nallakunta, Hyderabad -500 044, Telangana.**
**Cell No.92477 80549**

**IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT HYDERABAD**
**O.S. No. 1447 OF 2026**

**Between:**
**Kumari Komanduri Jayashree** D/O Late Komanduri Raghava Chary, aged 57 years occ: Nil, Elder Sister Deceased **Smt. kummaraguntla Padma Gayatri** Block-39, Flat-2, 10-3-906, Opp Latest Lucky Bakery, Vijayanagar Colony, VTC: Hyderabad, Hyderabad, Telangana.
**...Plaintiffs**

**AND**

1. The Tahsildar, Asif Nagar Mandal, Hyderabad-500028, TG.
2. All concerned.
**...Defendants**

To,
ALL CONCERNED,
**....Defendant No.2**

PLEASE TAKE NOTICE that the above said Plaintiff has filed the above suit for Declaration of Legal Heir to declare the plaintiff as the legal heir of deceased **Smt. Kummaraguntla Padma Gayathri,** who died on 07-12-2025 and the same is stand posted to 23-06-2026, if anybody having any objection in the above suit, appear at 10:30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.

***(BY ORDER OF THE COURT)***
Sd/-
**K. Praveena Reddy K. Ramlinga Reddy & Smt. K. Chaitanya Reddy Advocates**
**Office at H.No.2-2-1105/37/C/1, Street No.9, Tilak Nagar, New Nallakunta, Hyderabad -500 044, Telangana.**
**Cell No.92477 80549**



# జాతీయం-అంతర్జాతీయం





### మీనాక్షి నామినేషన్ తిరస్కరణపై

## ఏఐసీసీ గరంగరం

**అత్యవసరంగా భేటీ అయిన కాంగ్రెస్ అగ్రనేతలు**

**న్యూఢిల్లీ జూన్ ,11 (ఎ.ఎం.ఎస్)**
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షతన ఏఐసీసీ అత్యవసరంగా సమావేశమైంది. గురువారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఉదయం 11.30 గంటలకు ఈ సమావేశం ప్రారంభమైంది. పార్టీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జులు, పీసీసీ అధ్యక్షులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. మధ్యప్రదేశ్‌లో మీనాక్షి నటరాజన్ రాజ్యసభ్య నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తోసిపుచ్చిన అంశం ప్రధానంగా ఈ సమావేశంలో చర్చకు వచ్చింది. దీనికి సంబంధించి భవిష్యత్ కార్యచరణపై సమావేశంలో చర్చించారు. త్వరలోనే నిర్ణయాన్ని ఏఐసీసీ ప్రకటించనుంది.

## న్యాయమూర్తిపైనే ఆరోపణలు

**విచారణలో వివక్ష చూపారంటూ ఢిల్లీ కోర్టు సంచలన నోటీస్!**



**న్యూఢిల్లీ జూన్ ,11 (ఎ.ఎం.ఎస్)**
ఢిల్లీ న్యాయ వ్యవస్థలో ఒక అరుదైన, సంచలన పరిణామం చోటుచేసుకుంది. రెండు వేర్వేరు క్రిమినల్ ఫిర్యాదుల కేసులను విచారిస్తున్న ఒక జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌పై పక్షపాత వైఖరి, నిబంధనల ఉల్లంఘన వంటి తీవ్ర ఆరోపణలు రావడంతో.. ఆ కేసుల విచారణ ప్రక్రియపై ఉన్నత కోర్టు స్టే విధించింది. నిందితుల నుంచి వచ్చిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన ఢిల్లీ ప్రిన్సిపాల్ జిల్లా సెషన్స్ జడ్జి విజయ్ కుమార్ దహియా.. సదరు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోమల్‌కు నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా దీనిపై సీల్డ్ కవర్‌లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.న్యాయమూర్తి పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని, అందువల్ల తమ కేసులను వేరే కోర్టుకు బదిలీ చేయాలంటూ ఇద్దరు నిందితులు వేర్వేరుగా జిల్లా కోర్టులో ట్రాన్స్‌ఫర్ పిటిషన్లు దాఖలు చేశారు. ఇందులో ఒక పిటిషన్‌ను అద్విక్ క్యాపిటల్ లిమిటెడ్ వర్సెస్ ఫెయిర్‌ప్లాన్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కేసులో నిందితుడైన అమిత్ సరోగి దాఖలు చేయగా.. మరొక పిటిషన్‌ను రాజేష్ కుమార్ కౌశిక్ వర్సెస్ విపిన్ శర్మ అండ్ అదర్స్ కేసులో నిందితుడిగా ఉన్న దయానంద్ రాయ్ దాఖలు చేశారు. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపిస్తూ.. కనీస చట్టపరమైన నిబంధనలను కూడా పాటించకుండా మేజిస్ట్రేట్ కోర్టు వ్యవహరిస్తోందని ఆరోపించారు. సాధారణంగా క్రిమినల్ కేసుల్లో నిందితులకు సమన్లు జారీ చేయడానికి ముందు 'ప్రీ సమ్మనింగ్' ప్రక్రియలు పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే ఆ ప్రాథమిక ప్రక్రియలేవీ పూర్తి కాకముందే నిందితులకు నేరుగా నోటీసులు జారీ చేశారని వారు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా ఈ కేసులను కోర్టు అసాధారణమైన తొందరపాటుతో ముందుకు తీసుకెళ్తోందని.. ఇదే కోర్టులో విచారణ కొనసాగితే తమకు న్యాయమైన విచారణ లభిస్తుందనే నమ్మకం లేదని పిటిషనర్లు తమ పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేశారు.

### హర్మూజ్ జలసంధిని

## మూసేసిన ఇరాన్

- **అనుమతి లేకుండా నౌకలు వస్తే అంతే సంగతులంటూ హెచ్చరిక**



**టెహ్రాన్**
: ఇరాన్‌పై అమెరికా భీకర దాడులకు తెగబడిన విషయం తెలిసిందే. ఇరాన్‌లోని పలు కీలక ప్రాంతాలపై క్షిపణులతో దాడి చేస్తోంది. యూఎస్ దాడులకు ప్రతిదాడులకు దిగింది ఇరాన్. గల్ఫ్ దేశాల్లోని యూఎస్ సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ సేనలు దాడులు చేశాయి. ఈ నేపథ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో హర్మూజ్ జల సంధిని మూసివేస్తామని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐ.ఆర్.జీ.సీ.)ప్రకటించింది.
తమ అనుమతి లేకుండా ఈ జల మార్గం గుండా రాకపోకలు సాగిస్తే.. తగిన మూల్యం చెల్లించుకుంటారని ఆ సంస్థ తన అధికారిక టెలిగ్రామ్‌లో ఒక పోస్ట్‌లో పేర్కొన్నట్లు సీఎన్ఎన్ ఉటంకించింది. ఈ నేపథ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో హర్మూజ్ జల సంధిని మూసివేస్తామని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐ.ఆర్.జీ.సీ.)ప్రకటించింది. మరో వైపు ఇరాన్‌లోని పలు లక్ష్యాలపై అదనపు ఆత్మరక్షణ దాడులను ప్రారంభించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ బుధవారం (స్థానిక కాలమానం ప్రకారం) ప్రకటించింది. దురాక్రమణ చర్యలకు ప్రతిస్పందనగా ఈ చర్య చేపట్టినట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు.

## వీబీ- గ్రామ్ జీకి తాత్కాలిక కేటాయింపులు

- **రూ.95,692 కోట్లలో బీజేపీ పాలిత రాష్ట్రాలకే అత్యధికం**
- **యూపీకి రూ.9,721 కోట్లు..**
- **పశ్చిమ బెంగాల్‌కు రూ.8,508 కోట్లు**
- **తెలంగాణకు రూ.3825 కోట్లు.**
- **ఏపీకి రూ.7702 కోట్లు**



**న్యూఢిల్లీ ,జూన్ ,11 (ఎ.ఎం.ఎస్)**
వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) (వీబీ గ్రామ్ జీ) కింద 202627 ఆర్థిక సంవత్సరానికి గానూ కేంద్రం రూ.95,692.31 కోట్ల తాత్కాలికంగా నిధుల కేటాయింపును ప్రకటించింది. అయితే ఇందులో బీజేపీ పాలిత రాష్ట్రాలకు సింహ భాగం కేటాయించింది. యూపీకి అత్యధికంగా రూ.9,721.48 కోట్లు రాగా, పశ్చిమ బెంగాల్ రూ.8,508 కోట్లు అందుకోనుంది. ఇతర రాష్ట్రాలకు వాటి అవసరాలు, గత వ్యయాల ఆధారంగా నిధులు కేటాయించినట్టు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) స్థానంలో కేంద్రం తీసుకొచ్చిన ఈ వీబీ గ్రామ్ జీ తీవ్ర వివాదాన్ని రాజేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు దీని అమలుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ రాష్ట్రాలవారీగా ఈ తాత్కాలిక కేటాయింపులు జరిపింది. గత ఆర్థిక సంవత్సరంలో ఎంజీఎన్ఆర్జీజీఎస్ కింద రాష్ట్రాలు చేసిన ఖర్చును ప్రాతిపదికగా తీసుకొని ఈ తాత్కాలిక కేటాయింపులు జరిగాయని శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.

**ఇటీవలే ముసాయిదా నిబంధనలు విడుదల**
ఇటీవలే కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కొత్త వీబీగ్రామ్ జీ చట్టం అమలుకు సంబంధించిన ముసాయిదా నిబంధనలను విడుదల చేసింది. ఈ ఏడాది జులై 1 నుంచి ఈ పథకం అమలులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే తుది నిబంధనలు ఇంకా అమల్లోకి రాకముందే రాష్ట్రాలకు నిధుల ప్రవాహం ఆగిపోకుండా ఉండేందుకు ఈ మధ్యంతర కేటాయింపులు జరిపినట్టు సమాచారం. కొత్త పథకం కింద రాష్ట్రాల మధ్య నిధుల పంపిణీకి 16వ ఆర్థిక సంఘం సూచించిన ప్రమాణాలను అనుసరించాలని ముసాయిదా నిబంధనల్లో పేర్కొన్నారు. జనాభా అభివృద్ధి స్థాయి, భౌగోళిక పరిస్థితులు వంటి అంశాలు భవిష్యత్తు కేటాయింపుల్లో కీలక పాత్ర పోషించనున్నాయి.

**రాష్ట్రాలపై ఆర్థిక భారం**
అయితే కొత్త పథకం అమలులో ఒక కీలక మార్పు చోటుచేసుకుంది. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో కార్మికుల వేతన భారం పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరించేది. కానీ వీబీ గ్రామ్ జీ పథకం కేంద్ర ప్రాయోజిత పథకంగా మారింది. ఇందులో కేంద్రంరాష్ట్రాల మధ్య వ్యయభారం 60:40 నిష్పత్తిలో ఉండనుంది. ఈశాన్య రాష్ట్రాలు, హిమాలయ ప్రాంత రాష్ట్రాలు, శాసనసభ కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాలకు 90:10 నిష్పత్తి వర్తించనుంది. శాసనసభ లేని కేంద్ర పాలిత ప్రాంతాల విషయంలో మాత్రం మొత్తం వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించనుంది. అయితే మోడీ సర్కారు తీసుకొచ్చిన ఈ మార్పుతో రాష్ట్రాలపై ఆర్థిక భారం పడనుంది. ఈ నేపథ్యంలో కొత్త పథకం అమలు ఎలా సాగుతుందన్నది చర్చనీయాంశంగా మారింది.

**టాప్-10 రాష్ట్రాలు**
వీబీ గ్రామ్ జీ కింద తాత్కాలిక నిధుల కేటాయింపులో బీజేపీ, ఎన్డీఏ పాలిత రాష్ట్రాలకే అధిక మొత్తంలో దక్కాయి. యూపీ, పశ్చిమ బెంగాల్ తర్వాతి స్థానాల్లో ఏపీ, తమిళనాడు, రాజస్తాన్, బీహార్, మధ్యప్రదేశ్, కర్నాటక మహారాష్ట్ర, తెలంగాణలు ఉన్నాయి. ఏపీకి రూ.7702.21 కోట్లు కేటాయించగా, తెలంగాణకు 3,825.31 కోట్లు దక్కాయి.

## యూకే ప్రధానిపై చైనా గూఢచర్యం



**నాలుగేళ్లుగా ఆయన వాహనంలో సీక్రెట్ ట్రాకింగ్ డివైజ్**

**బ్రిటన్ :**
చైనాకు చెందిన ఓ రహస్య పరికరం బ్రిటన్ ప్రధాని వాహనంలో బయటపడింది. అయితే, దీనిని గుర్తించడానికి నాలుగేళ్ల ముందు నుంచే అందులో ఉన్నట్టు తెలిసి అధికారులు షాకయ్యారు. చైనా నుంచి వాహనం తయారీకి దిగుమతి చేసుకునే విడి భాగాల్లోనే దీనిని అమర్చి ఉంచారని, సీల్ చేసి ఉండటంతో అలాగే వాహన తయారీదారు దానిని వాడినట్టు అధికారులు తెలిపారు. ఈ డివైజ్ కేవలం ప్రధాని వాహనానికి మాత్రమే పరిమితం కాలేదని అంటున్నారు. అయితే, 2023లో యూకే మంత్రులు, కన్జర్వేటివ్ ప్రభుత్వంపై చైనా నిఘా పెట్టిన విషయం వెలుగులోకి వచ్చింది. యునైటెడ్ కింగ్డమ్‌లో భారీ భద్రతా వైఫల్యం కలకలం రేపుతోంది. ప్రధాన మంత్రి కీర్ స్టార్మర్ ఉపయోగించే ప్రభుత్వ వాహనంలో చైనా ట్రాకింగ్ డివైజ్‌ను బ్రిటిష్ నిఘా అధికారులు గుర్తించారు. లొకేషన్ డేటాను పంపగల ఈ పరికరం.. చైనా నుంచి దిగుమతి చేసుకున్న ఒక సీల్డ్ కాంపోనెంట్‌లో అమర్చి ఉందని, తనిఖీల్లో బయటపడటానికి ముందు సుమారు నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తోందన్న టెలిగ్రాఫ్ నివేదిక సంచలనంగా మారింది. విదేశీ గూఢచర్య ముప్పును తిప్పికొట్టేందుకు నిఘా అధికారులు, భద్రతా సిబ్బంది ప్రభుత్వ, దౌత్య అధికారుల వాహనాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ నెట్‌వర్క్ బయటపడింది. టెలిగ్రాఫ్ ఉటంకించిన నిఘా వర్గాల సమాచారం ప్రకారం.. వాహన తయారీదారుకు ఆ విడిభాగాన్ని పంపే ముందే చైనాకు చెందిన ఓ సబ్‌సప్లయర్ ఆ ట్రాకింగ్ పరికరాన్ని ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్ (ECU) లో అమర్చాడు. యూనిట్ సీల్ చేసి ఉండటం వల్ల వాహన తయారీదారుకు తెలియకుండానే దానిని ఆ వాహనంలో అమర్చారు. బ్రిటన్ మాజీ మంత్రి డంకన్ స్మిత్ కూడా దీనిని ధ్రువీకరించారు. ప్రధాని అధికారిక వాహనాలైన రేంజ్ రోవర్ సెంటినెల్స్‌లో ఉన్న ఈ డివైజ్‌లను గుర్తించడానికి భద్రతా దళాలు వాటి భాగాలను పూర్తిగా విడదీయాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.ఈ గూఢచర్యం కేవలం ప్రధాని కారుకు మాత్రమే పరిమితం కాలేదని, పాశ్చాత్య సరఫరా గొలుసులను దెబ్బతీయడానికి చైనా అవలంబిస్తున్న ఒక విస్తృతమైన, ఆటోమేటెడ్ వ్యూహంలో భాగమని నిఘా అధికారులు భావిస్తున్నారు. విడి భాగాలను భారీ ఎత్తున తయారు చేస్తారు కాబట్టి సాధారణ పౌరుడిదైనా లేదా ఒక దేశ ప్రధానిదైనా వీటిని ఉపయోగించే ప్రతి వాహనం కూడా ఒక ట్రాకింగ్ పరికరంగా మారిపోతుంది.

## ఫీఫా ప్రపంచ కప్ 2026లో కలకలం

**లియోనెల్ మెస్సీ పాస్‌పోర్ట్ డేటా లీక్**




**ఐస్‌ల్యాండ్ :**
ప్రపంచంలో అత్యధిక ఆదరణ కలిగిన క్రీడల్లో ఫుట్‌బాల్ ముందు వరుసలో ఉంటుంది. మ్యాచ్‌లను చూసేందుకు కోట్లాది మంది. మరి అలాంటి ఫుట్‌బాల్ సంగ్రామం జూన్ 11 నుంచి ప్రారంభం కానుంది. అమెరికా, కెనడా, మెక్సికో సంయుక్తంగా ఈ ప్రపంచ కప్‌కు ఆతిథ్యం ఇస్తున్నాయి. కానీ, ఈ టోర్నీ ప్రారంభానికి ముందు అనేక వివాదాల్లో ఇరుక్కొంటోంది. తాజాగా, ప్రపంచ దిగ్గజ ఆటగాడు లియోనెల్ మెస్సీ, ఆయన సహచరుల పాస్‌పోర్ట్ డేటా ఇప్పుడు లీకయ్యింది. మరో 24 గంటల్లో ప్రారంభం కానున్న ఫీఫా ప్రపంచ కప్ 2026ను వరుస వివాదాలు వెంటాడుతున్నాయి. తాజాగా, లియోనెల్ మెస్సీతో పాటు ఆయన అర్జెంటీనా సహచరుల పాస్‌పోర్ట్ డేటా లీక్ అయ్యింది. మంగళవారం ఐస్‌లాండ్‌తో జరిగిన ప్రపంచ కప్‌కు ముందు వార్మప్ మ్యాచ్ కోసం అర్జెంటీనా జట్టులోని లియోనెల్ మెస్సీతో సహా ప్రతి ఆటగాడి పాస్‌పోర్ట్ వివరాలు, ఒక భద్రతా లోపం కారణంగా లీక్ అయ్యాయని రాయిటర్స్ వార్తా సంస్థ ఒక నివేదికలో పేర్కొంది. అధికారిక జట్టు జాబితాలో ఉన్న పాస్‌పోర్ట్ నంబర్లు, మీడియా, ప్రజలకు విడుదల చేసే ముందు వాటిని బ్లర్ చేయాల్సి ఉంది. కానీ అలబామాలోని జోర్డాన్‌హేర్ స్టేడియంలో వాటిని ఎటువంటి మార్పులు చేయకుండానే విడుదల చేశారు. కానీ, ఐస్‌లాండ్ ఆటగాళ్లు తమ పాస్‌పోర్ట్ వివరాలను సమర్పించకపోవడంతో అవి బయటకు రాలేదు. దీనిపై స్పందించాల్సింగా అర్జెంటీనా ఫుట్‌బాల్ ఫెడరేషన్, ఫీఫాను రాయిటర్స్ సంప్రదించింది. ఫిఫా ప్రపంచకప్‌ను చుట్టుముట్టిన వివాదాల్లో ఇది తాజాది. ప్రపంచకప్‌లో పాల్గొనడానికి వచ్చిన సెనెగల్ ఆటగాళ్లను అమెరికాలోని విమానాశ్రయంలో మితిమీరిన భద్రతా తనిఖీలకు గురిచేశారంటూ వచ్చిన ఒక వీడియో తీవ్ర కలకలం రేపింది. సాడియో మానే, కాలిడౌ కౌలిబాలీ వంటి సూపర్ స్టార్స్ ఉన్న ఈ సెనెగల్ జట్టు... విమానం దిగిన తర్వాత శాన్ ఆంటోనియోలోని ఎయిర్‌పోర్ట్ టార్మాక్‌పైనే మెటల్ డిటెక్టర్లతో భద్రతా తనిఖీలు చేయించుకుంటుండగా ఎవరో వీడియో తీసినట్లు ఆరోపణలు వచ్చాయి. స్పెయిన్ వంటి జట్లకు ఇలాంటి కఠినమైన నిఖీలు చేయలేదని, కేవలం సెనెగల్ జట్టుకే ఎందుకు చేశారని పలువురు నెటిజన్లు ప్రశ్నించారు. న్యూయార్క్‌లో ఉజ్బెకిస్థాన్ జట్టుకు కూడా ఇలాంటి అనుభవమే ఎదురైందని మరికొందరు ఆరోపించారు. మరోవైపు, అమెరికాలో ప్రవేశానికి అనుమతించకపోవడంతో సోమాలియాకు చెందిన ప్రపంచకప్ రెఫరీ ఒకరు బుధవారం తన దేశానికి చేరుకున్నారు. అక్కడ ఆయనకు మద్దతుదారులు, అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తదుపరి ప్రపంచకప్‌లో తాను భాగం కావాలని కోరుకుంటోన్నానని, సోమాలియా యువత తమ దేశాన్ని చూసి గర్వపడాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్ కోసం ఫీఫా తుది జాబితాలో చోటు దక్కించుకున్న తర్వాత ఒమర్ అర్తాన్ ప్రపంచ కప్‌లో అధికారికంగా వ్యవహరించనున్న సోమాలియాకు చెందిన మొదటి రిఫరీ కానున్నారు. ఆఫ్రికాలోని అగ్రశ్రేణి రిఫరీలలో ఒకరైన ఆయన.. 2025లో ఆ ఖండంలోని ఉత్తమ పురుష రిఫరీగా ఎంపికయ్యారు. శనివారం మియామి అంతర్జాతీయ విమానాశ్రయంలో అతడ్ని అడ్డుకోవడంపై అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ స్పందించింది. భద్రతాపరమైన ఆందోళన కారణంగా అనుమతించలేదని ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ఆ వివరాలను మాత్రం వెల్లడించలేదు. ఈ నేపథ్యంలో ఆయన టోర్నమెంట్ రిఫరీల జాబితా నుంచి ఫీఫా తొలగించింది.
గత వారం అర్తాన్‌కు అమెరికా పర్యటనకు వీసా జారీ అయిందని, దానిని ప్రాసెస్ చేసిన కెన్యాలోని సోమాలియా రాయబార కార్యాలయం తెలిపింది. అమెరికా, మెక్సికో, కెనడా సంయుక్తంగా ఈ టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇస్తున్నాయి. మియామిలోని వారి శిక్షణా కేంద్రంలో ఇతర ప్రపంచ కప్ రిఫరీలను అర్తాన్ కలవాల్సి ఉంది.

## దీదీకి మరో షాక్



- **పార్టీకి, ఎంపీ పదవికి ప్రకాశ్ చిక్ బరైక్ రాజీనామా**

**కలకత్తా ,జూన్ ,11 (ఎ.ఎం.ఎస్)**
బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో దీదీ (మమతా బెనర్జీ) ఓటమి తర్వాత టీఎంసీ అంతర్గత విభేదాలతోరెండు ముక్కలవుతోంది. ఇప్పటికే పార్టీలోని ఎమ్మెల్యేలు రితబ్రత బెనర్జీ ఆధ్వర్యంలో రెండు వర్గాలుగా చీలారు. ఈ క్రమంలోనే తాజాగా టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీకి మరో రాజ్యసభ ఎంపీ షాక్ ఇచ్చారు. ఎంపీ పదవీతో పాటు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఎంపీ ప్రకాష్ చిక్ బరైక్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం రాజ్యసభ చైర్మన్ సిపి. రాధాకృష్ణన్‌కు లేఖ రాశారు. తన రాజీనామాను తక్షణమే ఆమోదించాలని కోరారు. ఒక వారంలో ముగ్గురు ఎంపీలు టీఎంసీకి రాజీనామా చేయడం గమనార్హం.
రెండు రోజుల క్రితం టీఎంసీ ఎంపీ సుష్మితా దేవ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే.
ఆమె రాజీనామాను రాజ్యసభ చైర్మన్ ఆమోదించారు.



### పశ్చిమాసియాలో అమెరికా భీకర దాడులు

## ధీటుగా బదులిస్తున్న ఇరాన్

**టెహ్రాన్ :**
పశ్చిమాసియాలో మరోసారి భీకర దాడులకు తెరలేపింది అమెరికా. ఒకవైపు శాంతి చర్చల పేరుతో కాల్పుల విరమణ ప్రకటించిన ట్రంప్.. తాజాగా వైమానిక దాడులకు తెగబడ్డారు. డెహ్రాన్, సిరిక్, మినాబ్, బందర్ అబ్బాస్ ప్రాంతాలపై మిసైళ్ల వర్షం కురిపించింది అమెరికా. దీంతో ఆయా ప్రాంతాలలో పేలుడు శబ్దాలు వినిపించాయి. మరోవైపు ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టంలో కూడా యాక్టివేట్ చేసింది. అంతకు ముందు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కూడా కీలక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని బాంబులు వేసున్నట్లు వెల్లడించారు. దీంతో మళ్లీ రెండు దేశాల మధ్య భయంకరమైన పరిస్థితులు నెలకొన్నాయి.అమెరికా దాడులను కూడా ఇరాన్ దీటుగా బదులిచ్చింది. కువైట్, బహ్రెయిన్, జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై ప్రతిదాడులు చేసింది. తమ దేశంలోని మువాఫాక్ సాల్టీ వైమానిక స్థావరం లక్ష్యంగా దూసుకొచ్చిన ఐదు క్షిపణులను కూల్చివేసినట్లు జోర్డాన్ తెలిపింది.

### శబరిమల బంగారం చోరీ కేసులో

## కీలక మలుపు

**హైకోర్టు ముందుకు పోలీసుల ఫైనల్ రిపోర్ట్!**



**తిరువునంతపురం, జూన్ ,11 (ఎ.ఎం.ఎస్ )** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప స్వామి ఆలయ పసిడి దొంగతనం కేసు మళ్లీ న్యాయస్థానం ముందుకు వచ్చింది. ఈ వివాదంపై కేరళ హైకోర్టుకు చెందిన 'దేవస్వం బెంచ్' సోమవారం నుంచి విచారణను పునఃప్రారంభించనుంది.
దాదాపు ఏడు నెలలుగా సాగుతున్న ఈ దర్యాప్తునకు సంబంధించిన తుది నివేదికను.. ప్రత్యేక విచారణ బృందం (ఎస్ఐటీ) నేడు కోర్టుకు సమర్పించనుంది. జంషెడ్‌పూర్‌లోని ప్రయోగశాలలో ఆలయ బంగారు పలకలపై నిర్వహించిన ఫోరెన్సిక్ ల్యాబ్ పరీక్షల ఫలితాలను కూడా ఎస్ఐటీ ఈ సందర్భంగా కోర్టుకు వివరించే అవకాశం ఉంది. జస్టిస్ ఎ. బద్రుద్దీన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న ఆలయ ప్రధాన అర్చకుడి బెయిల్‌ను రద్దు చేయాలంటూ ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌పై సుదీర్ఘంగా విచారణ జరపనుంది. కేరళలో కొత్తగా ఎన్నికైన యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) ప్రభుత్వం ఈ సున్నితమైన అంశంపై కోర్టులో ఎలాంటి చట్టపరమైన వైఖరిని తీసుకోబోతుందనేది ఇప్పుడు రాజకీయ, ఆధ్యాత్మిక వర్గాలలో ఆసక్తికరంగా మారింది. గతంలో విజిలెన్స్ కోర్టు దర్యాప్తు మధ్యలో చేసిన కొన్ని వ్యాఖ్యలు అనవసరమని పేర్కొన్న హైకోర్టు.. బెయిల్ ఉత్తర్వుల అర్హతలపై పూర్తిస్థాయిలో విచారిస్తామని స్పష్టం చేసింది.

## దేశవ్యాప్తంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు


**13 కల్లా కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలంటూ డిమాండ్**




**న్యూఢిల్లీ జూన్ , 11 (ఎ.ఎం.ఎస్)**
కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ గురువారం నుంచి దేశ వ్యాప్తంగా పలుచోట్ల ఆందోళనలు చేపట్టింది. గురువారం పుణె నగరంతో ప్రారంభించి లక్‌నవూ, అమృత్‌సర్, బెంగళూరు, జైపూర్, హైదరాబాద్‌లలో ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపింది. పోటీ పరీక్షల నిర్వహణలో వైఫల్యాలకు బాధ్యత వహిస్తూ ఈ నెల 13వ తేదీకల్లా కేంద్రమంత్రి రాజీనామా చేయాలని కోరింది.లేని పక్షంలో ఈ నెల 20వ తేదీ నుంచి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరవధిక ధర్నా చేపట్టనున్నట్లు హెచ్చరించింది. విద్యా వ్యవస్థను కాపాడుకొనేందుకు జరిపే ఈ పోరాటంలో దేశ వ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చింది. కాగా పర్యావరణవేత్త సోనమ్ వాన్‌చుక్ పుణెలో జరిపే నిరసనలో పాల్గొంటున్నట్లు సీజేపీ ఫౌండర్ అభిజీత్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## లండన్‌లో భారత సంతతి కుటుంబం మృతి

**36వ అంతస్తు నుంచి పడి దంపతులు సహా తొమ్మిదేళ్ల బాలుడు దుర్మరణం**





**లండన్ :**
: బ్రిటన్ రాజధాని లండన్‌లో.. ఓ భారత సంతతి కుటుంబం ఎవరూ ఊహించని విధంగా చనిపోయింది. ముఖ్యంగా వారు 45 అంతస్తుల ఎత్తైన అపార్ట్‌మెంట్‌లోని 36వ అంతస్తులో నివాసం ఉంటుంగా.. అక్కడి నుంచి పడే భార్యాభర్తలు సహా తొమ్మిదేళ్ల బాలుడు ప్రాణాలు కోల్పోయారు. అయితే వీరు ముగ్గురూ కలిసే ఆత్మహత్య చేసుకున్నారా లేక వీరిలోని ఒకరే ఇద్దరిని చంపేసిన ఆపై ఆత్మహత్య చేసుకున్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలిసే వరకు మీడియా ఎలాంటి కథనాలను సృష్టించవద్దని చెప్పుకొచ్చారు.

**అసలేం జరిగిందంటే..?**
భారత సంతతికి చెందిన 47 ఏళ్ల రాకేష్ నారాయణ్ పాయ్, 46 ఏళ్ల అదితి విజయ్ పారాల్కర్‌లు భార్యాభర్తలు. అయితే వీరికి తొమ్మిదేళ్ల కుమారుడు సిద్ పాయ్ పారాల్కర్ ఉన్నాడు. వీరంతా ప్రస్తుతం దక్షిణ లండన్‌లోని ఎలిఫెంట్ అండ్ క్యాజిల్ పరిధిలోని చర్చియార్డ్ రోలో ఉన్న 'హైపాయింట్' అనే 45 అంతస్తుల విలాసవంతమైన అపార్ట్‌మెంట్ టవర్‌లోని 36వ అంతస్తులో నివాసం ఉంటున్నారు. అయితే మే 27వ తేదీ ఉదయం సుమారు 7.30 గంటల సమయంలో వీరు ముగ్గురూ 36వ అంతస్తు నుంచి కింద పడ్డారు. ఒక్కసారిగా భారీ శబ్దం అవుతూ.. వారు కింద పడడాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే వారి వద్దకు పరుగులు పెట్టారు. ఓవైపు అంబులెన్సుకు, మరోవైపు పోలీసులు సమాచారం ఇచ్చి.. వారికి సాయం చేసే ప్రయత్నం చేశారు. అయితే మెట్రోపాలిటన్ పోలీస్ అధికారులతో పాటు లండన్ అంబులెన్స్ సర్వీస్, ఎయిర్ అంబులెన్స్, ఫైర్ బ్రిగేడ్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్ర గాయాలపాలైన ఆ ముగ్గురిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే వారు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఇదిలా ఉండగా.. ఈ ఘోర విపత్తుపై బ్రిటన్ పోలీసులు నిఘా పెట్టారు. వీరంతా ఆత్మహత్య చేసుకున్నారా, లేక ఎవరైనా హత్య చేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అయితే బ్రిటీష్ మీడియా కథనాల ప్రకారం మాత్రం.. రాకేష్‌యే తన భార్య, కుమారుడిని చంపేసి ఆపై ఆత్మహత్య చేసుకున్నట్లు వివరిస్తున్నారు. ఇందుకు కారణాలను కూడా సదరు సంస్థలు వెల్లడించాయి.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## తెలంగాణలోనే ఆదర్శ మార్కెట్‌గా పటాన్చెరు వ్యవసాయ మార్కెట్..



**- అతి త్వరలో మేకల మండి, చేపల మార్కెట్ నిర్మాణం..**
**- త్వరితగతిన దుకాణాల సముదాయాల నిర్మాణ పనులు..**
**- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరు (వుదయం):**

పటాన్చెరు ప్రాంత అభివృద్ధి, వ్యాపార విస్తరణ, మరియు ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పర్యటించారు. యార్డు పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పది సంవత్సరాల క్రితం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు మార్కెట్ అభివృద్ధికి దశలవారీగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని తెలిపారు. 20కోట్ల 46లక్షల రూపాయల అంచనా వ్యయంతో 172 దుకాణాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్దేశించిన గడువుల్లోగా వీటిని పూర్తి చేసి లైసెన్స్ వ్యాపారస్తులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మేకల మండి, చేపల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మేకల మండితో పాటు ఆధునిక స్లాటర్ హౌస్‌తో పాటు ఎస్‌టీపీ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.మార్కెట్‌లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు.ప్రభుత్వ నిధులతో పాటు మార్కెట్ ఆదాయాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్ అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వ్యాపారులు, స్థానిక ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సహకారంతో మార్కెట్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన, నంబర్ వన్ మార్కెట్‌గా అభివృద్ధి చేస్తామని చెప్పారు. మేకల మండి ఏర్పాటు కోసం మార్కెట్ సమీపంలోని రైల్వే శాఖకు చెందిన 38 ఎకరాలను మార్కెట్ శాఖకు బదలాయించాలని గతంలో అప్పటి మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ద్వారా కేంద్రానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి భూమి కేటాయింపు అంశం పైన చర్చించడం జరుగుతుందని తెలిపారు. మార్కెట్ ఆదాయం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెటింగ్ విభాగం డిఈ రవీందర్, మార్కెట్ కార్యదర్శి సునీల్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ ను ప్రారంభించిన రెవెన్యూ అదనపు కలెక్టర్



**మహబూబ్ నగర్ జూన్11 (వుదయం ప్రతినిధి)**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాంప్లెక్స్‌లోని జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ఖరీఫ్ సీజన్-2026కు సంబంధించి యూరియా యాప్ ను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.వి హరిప్రియ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యూరియా డిస్ట్రిబ్యూషన్ యాప్ ద్వారా రైతులు యూరియాను సులభంగా కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. గతంలో రైతులు తమ పనులు మానుకుని యూరియా కోసం క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది, ప్రస్తుతం అలాంటి ఇబ్బందులు లేకుండా ఈ యాప్ ద్వారా జిల్లాలోని 17 మండలాల్లో ఉన్న 250 అధీకృత విక్రయ డీలర్ దుకాణాల్లో ఎక్కడైనా యూరియాను బుక్ చేసుకుని పొందవచ్చని పేర్కొన్నారు.వానాకాలం సీజన్-2026కు అవసరమైన మేరకు యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత ఏ మాత్రం లేదని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 14,759 బ్యాగులు (664 మెట్రిక్ టన్నులు) యూరియా యాప్ ద్వారా రైతులు బుక్ చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.అదేవిధంగా మార్క్ ఫెడ్‌లో 5,868 మెట్రిక్ టన్నులు, కంపెనీ గోదాముల్లో 2,339 మెట్రిక్ టన్నులు, హోల్‌సేల్ డీలర్ల వద్ద 306 మెట్రిక్ టన్నులు కలిపి మొత్తం 8,513 మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని వెల్లడించారు. జిల్లాలో కౌలు రైతులు, ఆర్‌ఓఎఫ్‌ఆర్ రైతులు కూడా ఈ యాప్ ద్వారా యూరియాను పొందవచ్చని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే పారదర్శకంగా యూరియా సరఫరా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్, ఏ.డి.ఏ (టెక్నికల్) బి. మాధవి, వ్యవసాయ అధికారి (టెక్నికల్) ఎం.ఎ. బాసిత్, ఇతర వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: శాస్త్రవేత్త టి. రవీందర్




**- సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'ప్లాస్టిక్ రహిత' అవగాహన సదస్సు**
**- బట్ట సంచులు, పర్యావరణ అనుకూల -**
**-వస్తువుల వాడకంపై విద్యార్థుల సోషల్ మీడియా ప్రచారం**

**సిద్దిపేట, జూన్ 11వుదయం బ్యూరో)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా గురువారం సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పర్యావరణ అవగాహన, ప్లాస్టిక్ రహిత ప్రచారం నిర్వహించారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో పాటు దాదాపు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలు అవసరం:ఈ సదస్సులో కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ శాస్త్రవేత్త టి. రవీందర్ పాల్గొని ప్లాస్టిక్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, వాటికి ప్రత్యామ్నాయంగా కింది పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు.ప్లాస్టిక్ కప్పులకు బదులుగా మట్టి కప్పులు, ప్లాస్టిక్ ప్లేట్లకు బదులుగా ఇస్తరాకులు, చెక్క స్పూన్లు వాడాలి. మంచి నీళ్ల కోసం ప్లాస్టిక్ బాటిళ్లకు బదులు మట్టి కుండలను ఉపయోగించాలి. మార్కెట్‌కు వెళ్లేటప్పుడు బట్ట సంచులను మాత్రమే వాడాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత మాట్లాడుతూ.. ఇప్పటికే తమ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పర్యావరణ అనుకూల పద్ధతులను అవలంబిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు సాధ్యమైనంత వరకు స్టీల్ వాటర్ బాటిళ్లనే ఉపయోగిస్తున్నారని, కళాశాల ప్రాంగణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.అవగాహన సదస్సు అనంతరం, విద్యార్థులంతా ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయ వస్తువుల ప్రాధాన్యతను వివరిస్తూ ట్విట్టర్ (X), యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పెద్ద ఎత్తున డిజిటల్ ప్రచారం నిర్వహించారు. పర్యావరణానికి మేలు చేసే పద్ధతులనే పాటిస్తామని విద్యార్థులు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్మిచేడులో అర్ధరాత్రి 'మట్టి' ఉద్రిక్తత.. గద్వాలలో యథేచ్ఛగా సహజ వనరుల దోపిడీ.. లారీని అడ్డుకున్న గ్రామస్థులు!

**గద్వాల జూన్ 11 (వుదయం బ్యూరో)**



జిల్లా కేంద్ర సమీపంలోని జమ్మిచేడు పరిధిలో అర్ధరాత్రి వేళ భూగర్భ వనరుల దోపిడీ పతాక స్థాయికి చేరింది. అధికారుల నిఘా లోపాన్ని ఆసరాగా చేసుకుని కొందరు కేరడీలు యథేచ్ఛగా సాగిస్తున్న అక్రమ మట్టి రవాణాను స్థానిక గ్రామస్థులు తిప్పికొట్టారు. గురువారం అర్ధరాత్రి నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి పర్మిషన్లు లేకుండా మట్టిని తరలిస్తున్న భారీ లారీని గ్రామస్థులు ప్రాణాలకు తెగించి అడ్డుకున్నారు. దీంతో జమ్మిచేడు శివారులో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది.చీకటి పడితే చాలు.. జెసిబిల జాతర!స్థానికుల గుండెల్లో గుబులు రేపుతున్న ఈ 'మట్టి' దందా గత కొంతకాలంగా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. పగటి పూట సాధువుల్లా నడుచుకునే సదరు మాఫియా మూకలు, చీకటి పడగానే జెసిబిలు, హిటాచీలతో రంగంలోకి దిగుతున్నాయి. జమ్మిచేడు పరిసరాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు భూములను గుల్ల చేస్తూ రూ. లక్షల విలువైన మట్టిని యథేచ్ఛగా మార్కెట్లోకి తరలిస్తున్నారు. స్థానికులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. 'మామూలు'గా స్పందించి చేతులు దులుపుకున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఛేజ్ చేసి పట్టుకున్నారు.. గురువారం రాత్రి కూడా భారీ లోడ్‌తో అనుమానాస్పదంగా వెళ్తున్న లారీని గమనించిన గ్రామస్థులు, యువకులు సంఘటితమయ్యారు. వాహనాన్ని వెంబడించి మరీ జమ్మిచేడు సమీపంలో అడ్డుకున్నారు. పర్మిషన్ కాగితాలు చూపించాలని నిలదీయగా.. లారీ నిర్వాహకులు పొంతన లేని సమాధానాలు చెబుతూ, స్థానికులను బెదిరించే ప్రయత్నం చేశారు. దీంతో ఆగ్రహోదగ్రులైన గ్రామస్థులు లారీని కదలనివ్వకుండా అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. మా కళ్ల ముందే ఊరి సంపదను దోచేస్తుంటే అధికారులు ఏసీ గదుల్లో నిద్రిస్తున్నారా? అర్ధరాత్రి వేళల్లో ఇంత పెద్ద ఎత్తున లారీలు తిరుగుతుంటే మైనింగ్, పోలీస్ యంత్రాంగానికి కనపడకపోవడం వెనుక మతలబు ఏంటి? ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలి." — గ్రామస్థుల ఆగ్రహం ఉన్నతాధికారులు స్పందించేనా? ఈ అక్రమ రవాణా వెనుక స్థానిక రెవెన్యూ, మైనింగ్ అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఎస్పీ స్పందించి జమ్మిచేడులో సాగుతున్న అక్రమ తవ్వకాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై, మట్టి మాఫియాపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, లేనిపక్షంలో కలెక్టరేట్ ముట్టడికి వెనుకాడబోమని గ్రామస్థులు హెచ్చరించారు.

## పరిశోధనలో శ్రేష్ఠతకు గీతం ప్రాధాన్యం

**- మెంటరింగ్ ద్వారా పెంపొందించే వ్యూహాత్మక కార్యక్రమానికి శ్రీకారం**

**పటాన్చెరు (వుదయం):**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, తన ప్రాంగణాలన్నింటిలో పరిశోధన సామర్థ్యాలను బలోపేతం చేయడానికి, విద్యాపరమైన శ్రేష్ఠత సంస్కృతిని పెంపొందించడానికి ఉద్దేశించిన 'మెంటరింగ్ ద్వారా గీతం పరిశోధనలో శ్రేష్ఠత' అనే వ్యూహాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నిపుణుల మార్గదర్శకత్వం, విజ్ఞానాన్ని పంచుకునే సమావేశాల ద్వారా పరిశోధన నైపుణ్యాలను మెరుగుపరచడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్టు వ్యూహాత్మక కార్యక్రమాల డైరెక్టర్ డాక్టర్ మంజుల రావు గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా, గీతంలోని ఓరల్ పాథాలజీ, మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ హైందవి బల్లా 'వైద్య సాంకేతికత, బహుళ విభాగాల ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణ' అనే అంశంపై జూన్ 18న సాయంత్రం 6.00 గంటలకు ప్రారంభ ఆన్ లైన్ ఉపన్యాసం ఇస్తారని, దీనిని డాక్టర్ ధ్రుబ చౌదరి సమన్వయం చేస్తారని వెల్లడించారు. ఈ ఉపన్యాసం, వైద్యం, దంతవైద్యం, బయోమెడికల్ ఇంజనీరింగ్, కృత్రిమ మేధస్సు, డిజిటల్ హెల్త్ టెక్నాలజీల కలయికను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, బహుళ విభాగాల ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణపై దృష్టి సారిస్తుందని తెలియజేశారు. అనువాద, ఆవిష్కరణ ఆధారిత ఆరోగ్య సంరక్షణ ప్రాజెక్టులకు అవసరమైన నైతిక ఆమోదాలు, క్లినికల్ ధ్రువీకరణ, నియంత్రణ మార్గాలు, డాక్యుమెంటేషన్, సమ్మతి అవసరాలతో సహా, వైద్యపరంగా సంబంధిత పరిశోధనను నిర్వహించడంలో ఇమిడి ఉన్న పరిపాలనా, నియంత్రణ ప్రక్రియలను ఈ చర్చలు వివరిస్తాయన్నారు. ఈ రంగంలోని ప్రముఖ నిపుణులు పంచుకునే అంతర్దృష్టుల నుంచి ప్రయోజనం పొందడానికి, ఈ సమావేశంలో పాల్గొనవలసిందిగా విశ్వవిద్యాలయం పరిశోధన అధ్యాపకులను, పోస్ట్ డాక్టోరల్ స్కాలర్లను, పీహెచ్.డీ. స్కాలర్లను, వర్ధమాన పరిశోధకులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు.బయోమెటీరియల్స్, బయోఇంజనీరింగ్ పై పరిశోధనా ఆసక్తులు కలిగిన, శాన్ ఫ్రాన్సిస్కోలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన విశిష్ట పరిశోధకురాలు ప్రొఫెసర్ సునీతా హో మార్గదర్శనంలో, ఈ ఏడాది ప్రారంభంలో 'మెంటరింగ్ ద్వారా పరిశోధనలో శ్రేష్ఠత' అనే కార్యక్రమం రూపుదిద్దుకున్నట్టు వివరించారు. ప్రొఫెసర్ హో మే నెలలో గీతంను సందర్శించి, ఒక పరిశోధన, మెంటరింగ్ రిట్రీట్ ను నిర్వహించి, ఈ మెంటర్ షిప్ ఆధారిత పరిశోధన కార్యక్రమానికి పునాది వేసినట్టు తెలియజేశారు.గీతం ప్రాంగణాలన్నింటిలో సహకార, అంతర్‌విషయ, ప్రభావవంతమైన పరిశోధనను ముందుకు తీసుకెళ్లడానికి విద్యా, పరిశోధన వర్గాల నుంచి చురుకైన భాగస్వామ్యం కోసం నిర్వాహకులు ఎదురు చూస్తున్నట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బీజేపీపై మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి విమర్శలు




**హైదరాబాద్/ సంగారెడ్డి వుదయం.**

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలను పరిష్కరించడం కంటే రాజకీయ కుట్రలు, కుతంత్రాలకే ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించారు.మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను ఉద్దేశపూర్వకంగా అడ్డుకున్నారని ఆయన అన్నారు. ఒక చిన్న కేసును సాకుగా చూపించి ఎన్నికల కమిషన్ ద్వారా నామినేషన్ తిరస్కరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. గాంధేయ సిద్ధాంతాలతో పనిచేసే మీనాక్షి నటరాజన్ వంటి మహిళా నేతను అడ్డుకోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఎన్నికల కమిషన్‌ను బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తోందని జగ్గారెడ్డి ఆరోపించారు. అధికారాన్ని ఉపయోగించి రాష్ట్రాలను కబ్జా చేయడం, ప్రతిపక్షాలను అణచివేయడం బీజేపీ లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఒక రాజ్యసభ సీటు కోసం ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా అని ప్రశ్నించారు.మోదీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆయన విమర్శించారు.కోట్లాది ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పినా ఆ హామీలు అమలు కాలేదని, నల్లధనాన్ని దేశానికి తీసుకొస్తామని చెప్పినా ఫలితం కనిపించలేదని అన్నారు. బీజేపీ నాయకులు తమ మాట నిలబెట్టుకోవడంలోనే తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నాయకుల విమర్శలపై స్పందిస్తూ, "దొంగతనం చేసింది బీజేపీ, కానీ బురద జల్లేది బీఆర్ఎస్" అని వ్యాఖ్యానించారు. బీజేపీ చేసిన చర్యలను ప్రశ్నించకుండా కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. ప్రతిపక్ష నాయకుడు హరీష్ రావు ఆధారాలు లేకుండా వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్‌లో కోవర్టులు ఉన్నారనే ఆరోపణలపై స్పందిస్తూ, బీజేపీ తన చర్యలపై చర్చ జరగకుండా దృష్టి మళ్లించేందుకు ఇలాంటి ప్రచారం చేస్తోందన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారు ఎవరైనా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నమోదు కాని కేసును ఆధారంగా తీసుకుని నామినేషన్ తిరస్కరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని జగ్గారెడ్డి అన్నారు. బీజేపీ తన రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవస్థలను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు.

## తంగళ్లపల్లి ఇంటిగ్రేటెడ్ స్కూల్ రాష్ట్రానికే రోల్ మోడల్: కలెక్టర్ కె. హైమావతి



**- ₹200 కోట్లతో, 23 ఎకరాల విస్తీర్ణంలో శరవేగంగా నిర్మాణ పనులు**
**యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**

**సిద్దిపేట, జూన్ 11 (వుదయం బ్యూరో)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్లపల్లి గ్రామ శివారులో ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న 'ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్' పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దాదాపు 23 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో, రూ. 200 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ నిర్మాణ ప్రాంతమంతటా ఆమె కాలినడకన కలియతిరిగారు. పనుల ప్రగతిని, నాణ్యతా ప్రమాణాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిర్మితమవుతున్న విద్యాసంస్థల కాంప్లెక్స్‌లలో తంగళ్లపల్లి స్కూల్ నిర్మాణ పురోగతి అగ్రస్థానంలో ఉండటం విశేషమన్నారు. 23 ఎకరాల సువిశాల స్థలంలో నిర్మిస్తున్న ఇంత పెద్ద విద్యాసంస్థ పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకూడదని స్పష్టం చేశారు. అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత కాలవ్యవధిలోగా పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఈడబ్ల్యూఐడిసి ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. చుట్టూ కొండల నడుమ, పచ్చని ప్రకృతి, ఆహ్లాదకరమైన చెట్ల మధ్య నిర్మితమవుతున్న ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు.ఈ భారీ ప్రాజెక్టు పనులు ఎలాంటి అడ్డంకులు లేకుండా సాగడానికి రెవెన్యూ అధికారులు తరచూ నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఈడబ్ల్యూఐడిసి అధికారులు, స్థానిక రెవెన్యూ సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## భూనిర్వాసితుల సమస్యలపై మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూల స్పందన

**- కలెక్టర్‌కు ఫోన్ చేసి తక్షణ చర్యలకు ఆదేశం.. ఎవరికీ అన్యాయం జరగదంటూ భరోసా**

**గజ్వేల్, జూన్ 11 (వుదయం ప్రతినిధి)**




కొండపోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ ప్రాజెక్టుల భూనిర్వాసితుల దీర్ఘకాలిక సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు. గురువారం నిర్వాసితుల ప్రతినిధులు మంత్రిని కలిసి, తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. అర్హులైన నిర్వాసితులందరికీ తక్షణమే ఇండ్ల స్థలాల (ప్లాట్ల) కేటాయింపు పూర్తి చేయాలి. నోటిఫికేషన్ సమయానికి 18 ఏళ్లు నిండిన యువతీ యువకులకు రావాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని వెంటనే విడుదల చేయాలి.ఒంటరి మహిళలకు ప్రత్యేక ప్యాకేజీ, ప్లాట్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇచ్చి ఆలస్యాన్ని నివారించాలి.నిర్వాసితుల సమస్యలను ఓపికగా విన్న మంత్రి.. సమావేశం జరుగుతుండగానే జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. కొండపోచమ్మ, మల్లన్న సాగర్ భూనిర్వాసితుల సమస్యలను మానవీయ కోణంలో పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్యాకేజీలు, ప్లాట్లు అందేలా వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్వాసితుల పక్షాన ఉంటుందని, ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రి సానుకూల స్పందన పట్ల భూనిర్వాసితులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధులు హయాద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, మామిడాల గ్రామ సర్పంచ్ ఎడ్ల పోచయ్య, ఉమ్మారెడ్డి, బాల్ నర్సు, రామాచారి మరియు పెద్ద సంఖ్యలో భూనిర్వాసితులు పాల్గొన్నారు.

## సర్పంచ్ అధికారం అడ్డుపెట్టుకొని అక్రమ భూమి రిజిస్ట్రేషన్

**-అడిగినందుకు దాడి**
**-బాధితురాలు సుశీల శ్రీశైలం**

**ఆందోల్ జోగిపేట్ వుదయం**

గురువారం మండల పరిధిలోని నేడి గుంట గ్రామంలో బాధితురాలు సుశీల మాట్లాడుతూ మా బావ అయినా ఒగ్గు సంగమేశ్వర్ అక్రమంగా సర్వే నెంబర్ 72రు మరియు 117ఆ4 భూమి మొత్తం భూమి 18 గుంటల 50 సెంట్లు అక్రమంగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న బావ అయిన ఒగ్గు సంగమేశ్వర్ కు అడిగితే నాపై బూతు పురాణాలు చుట్టూ నాపై దాడి చేయడానికి వస్తే నేను డ్రైవర్ నువ్వు వీడియోలు ఫోటోలు తీయకు అని కాలర్ పట్టుకుని అడిగిన కానీ నా యొక్క భర్త ఒగ్గు శ్రీశైలం సుశీల పై దాడి చేయడమే కాకుండా గత వారం రోజుల నుండి సర్పంచ్ అయినా ఒగ్గు సాయికిరణ్ అడిగిన వరుసకు కొడుకు అని అడిగితే చిన్నమ్మ ఈ పోదు చేపిస్తా రేపు చేపిస్తా అంటూ నాకు మభ్యపెట్టుకుంటూ వచ్చినాడు బుధవారం అయినా తాసిల్దార్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ అడగడానికి పోతే డ్రైవర్తో నాపై దాడికి దిగారని బాధితురాలు సుశీల మొర పెట్టుకున్నారు నాకు న్యాయం చేయాలని నేను



పోలీస్ స్టేషన్ పోతే నువ్వే దాడి చేసినా అంటూ పోలీసులు నాపై దాడి కేసు నా భర్త పై నాపై పెట్టారని బాధితురాలు పెట్టుకున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని మొర పెట్టుకున్నారు

## వరి ధాన్యం జాప్యం చేయకుండా వెంటనే కొనుగోలు చేయాలి



**- అడిషనల్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ కు మెమోరండం అందజేత**
**వరి రైతులను తూకం పేరుతో మోసం చేయడం తగదు**
**- వరి ధాన్యం రవాణా చార్జీలు రైతులపై మోపడం సరికాదు**
**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్**

**వికారాబాద్ జూన్ 11 (వుదయం బ్యూరో)**

వరి ధాన్యం అమ్మబోతే రైతులకు అష్ట కష్టాలు తప్పండంలేదని ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర జాప్యంతో రైతులు నెలల తరబడి కొనుగోలు కేంద్రాలలో పడిగాపులు కాస్తూ నరకయాతన పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర సంఘం జిల్లా కార్యదర్శి గంటి సురేష్ కుమార్ అన్నారు, వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మెమోరండం అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకం కోసం కుప్పలు పోసిన రాసుల్లోనే ధాన్యం మొలకెత్తుతుందని ధాన్యం కొనుగోలు మందకొడిగా సాగడంతో రెండు నెలలుగా ధాన్యం దగ్గరే పడిగాపులు కాయవలసి వస్తుందని వర్షాకాలం వ్యవసాయ పనులు కుంటుపడుతున్నాయన్నారు, నిత్యం వర్షాలు పడడంతో ఆరబెట్టడం, కుప్పలు చేయడం కోసం అదనపు వ్యయప్రయాసాలు పడుతున్నారన్నారు, నిబంధన ప్రకారం ధాన్యం కొనుగోలు చేసే సమయంలో బస్తాకు 41 కిలోల 500 గ్రాములు తూకం ఉండాలి, కానీ ధాన్యం తూకం సమయంలోనే అనేక కారణాలను చూపుతూ మూడు నుంచి నాలుగు కిలోల వరి ధాన్యాన్ని అదనంగా తీస్తూ రైతులను నిలువున ముంచుతున్నారన్నారు. రైతులు పండించిన పంటకు లాభం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి సెంటర్ల నుండి రైస్ మిల్లులకు వరి ధాన్యాన్ని తరలించేందుకు రైతులే రవాణా చార్జీలు భరించడంతో పండించిన పంట రవాణా చార్జీలకే వేచించవలసి వస్తుందన్నారు. రవాణా చార్జీలు రైతులపై వేయకుండా రవాణా చార్జీలను రైతులకు అందించాలన్నారు. రైతులు వరి కోసి రెండు నెలల పైన కావస్తున్న ఇప్పటివరకు దాన్యం అమ్మ లేక నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. అమ్మ పోతే అడవి.. కొనబోతే కొరవి అన్న చందంగా అన్నదాతల పరిస్థితి ఉందన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకునేందుకు పడరాని పాట్లుపడుతున్నారన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన పంటను ధాన్యం అమ్ముకునేందుకు ఇబ్బందులు పడడమే కాకుండా రైతును నిలువున దోచుకుంటున్నారన్నారు. వరి ధాన్యం రైతులకు ప్రతి సంవత్సరం అమ్ముకునేందుకు కష్టాలు తప్పడం లేదన్నారు. వర్షాలు పడడంతో రైతులు తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా దాన్యం కొనుగోలులో జాప్యం చేయకుండా వెంటనే కొనుగోలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, ఆచారి, బుగ్గప్ప, నర్సింలు, అనంతయ్య, సాయప్ప విమలమ్మ, సావిత్రమ్మ, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త మృతదేహానికి నివాళులర్పించిన మైనంపల్లి హనుమంతరావు..

**మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి**



నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త జీడి. భూమా గౌడ్ బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, డాక్టర్ మోహన్ నాయక్, లు హాజరై పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంచి కార్యకర్తను కోల్పోయామని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల జూన్ 11 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ దినోత్సవంకు సంబంధించిన గోడపత్రికలను సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. యాక్షన్ టు జస్టిస్ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు విన్సెంట్ థామస్, డిసిపిఓ నరసింహ, కోఆర్డినేటర్ చంద్రశేఖర్, ఎడ్విన్ థామస్, శ్రీలక్ష్మి, సోషల్ మొబిలైజర్స్ ధనలక్ష్మి, విజ్ఞులత, మద్దిలేటి పాల్గొన్నారు.

## పేటలో నేడు సమీకృత మార్కెట్ ప్రారంభోత్సవం

**నారాయణపేట టౌన్ జూన్11 (వుదయం ప్రతినిధి)**

సేంద్రియ కూరగాయలు పండించే రైతులు సేంద్రియ ఆహారం దినుసులు పండించే రైతుల కోసం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా సమీకృత మార్కెట్ ను జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు భారతీయ కిసాన్ సంగ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా తెలిపారు. వాట్సాప్ గ్రూపులు, రైతులు, మహిళా సంఘాలు, కళాకారులు ఈ విషయాన్ని గమనించి ఈ నెల 12న ఉదయం 10:30 గంటలకు సమీకృత మార్కెట్ యార్డుకు చేరుకోవాలని ఆయన కోరారు.నారాయణపేట జిల్లాలోని సేంద్రియ రైతులు, ప్రకృతి రైతులు, మహిళా సంఘాలు, చేనేత కార్మికులు, కుమ్మరి కళాకారులు, వెదురు కళాకారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి

**-కేసు నమోదు చేసిన పోలీసులు**

**తాండూరు వుదయం ప్రతినిధి జూన్ 11 :-**

తాండూరు మండలం జిన్గూర్తి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తుంగుల జగన్,(50) అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన అజ్మత్ అలీ పొలంలో పొలానికి నీటి సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన పైపులైన్ మరమ్మత్తు పనుల కోసం వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు చెప్పారు. గురువారం రోజు జినుగుర్తి అనుబంధ గ్రామం తాండ సమీపంలోని ఓ పొలంలో నీటి పైపులైన్ మరమ్మత్తు పనుల కోసం వెళ్లిన తుంగల జగన్ కు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. జరిగిన సంఘటనపై విచారణ చేపట్టేందుకు కరణ్ కోట్ ఎస్సై వినోద్ ఆదేశాల మేరకు వెళ్లిన పోలీసులు జరిగిన ఘటనపై విచారణ చేపట్టారు. అనంతరం శవాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం తాండూరులోని జిల్లా ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మృతురాలి భారీగా అనసుజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పది కొనుగోలు కేంద్రాల ద్వారా రెండు లక్షల 44వేలకు పైచిలుకు బస్తాల దాన్యం కొనుగోలు

- లక్ష 5 వేల బస్తాల మక్కల కొనుగోలు.
- రైతుల ఖాతలో ధాన్యం డబ్బులు 90% పైగానే జమ.
- రైతుల ఖాతాలో మక్కల డబ్బులు 25% మాత్రమే జమ.
- సొసైటీ పిఐసి చైర్మన్ రామస్వామినాయక్.



ఖానాపురం, జూన్ 11 (వుదయం ప్రతినిధి):ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని 10 కొనుగోలు కేంద్రాలు 1) ఖానాపురం1, 2) ఖానాపురం2, 3) రాగంపేట, 4) బుధరావుపేట, 5) మంగళవారిపేట, 6) మనుబోతులగడ్డ, 7) బండమీదిమామిడితాండ, 8) అశోక్ నగర్, 9) దబిరిపేట,10) ధర్మరావుపేట కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ మద్దతు ధరతో రెండు లక్షల 44 వేల పైచిలుకు వరి ధాన్యం బస్తాలను, లక్ష అయిదు వేల మక్కాలను రైతుల వద్ద నుండి కొనుగోలు చేసినట్లు సొసైటీ పిఐసి చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఐసి చైర్మన్ మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని 10 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రెండు లక్షల 44 వేలకు పైచిలుకు దాన్యం బస్తాలను రైతుల వద్ద నుండి కొనుగోలు చేసినట్లు తెలుపుతూ 90% పైగా రైతులకు ధాన్యం డబ్బులు అకౌంట్లో జమ అయినట్లు తెలిపారు అలాగే లక్ష 5 వేల బస్తాల మక్కలను రైతుల నుండి కొనుగోలు చేయగా నేటి వరకు 25 శాతం మాత్రమే రైతుల ఖాతాలో మక్కల డబ్బులు జమైనట్లు చైర్మన్ తెలిపారు. వరి ధాన్యం కొనుగోలులో గాని మక్కల కొనుగోళ్లలో గాని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలను సమర్థవంతంగా కొనుగోలు చేసిన సొసైటీ సీఈవో ఎలబోయిన ఆంజనేయులు, స్టాఫ్ అసిస్టెంట్ మెరుగు రాజు, సిబ్బంది వినయ్, అశోక్, కొమురయ్య, వీరేష్, భీమయ్య తదితరులకు పిఐసి చైర్మన్ కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

ప్రధానోపాధ్యాయులకు మధ్యాహ్న భోజన కార్మికులకు శిక్షణ కార్యక్రమం.
**ఎంఈఓ చరణ్ సింగ్.**

ఖానాపురం, జూన్ 11 (వుదయం ప్రతినిధి):ఈనెల 15 నుండి పాఠశాలలు ప్రారంభం అవుతున్న సందర్భంగా విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని మధ్యాహ్న భోజన వర్కర్లకు మండల విద్యాశాఖ అధికారి చరణ్ సింగ్ తెలిపారు. గురువారం ఎంఈఓ సమక్షంలో కాంప్లెక్స్ వారిగా ప్రధానోపాధ్యాయులకు మధ్యాహ్న భోజన వర్కర్లకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ చూచి శుభ్రత పాటిస్తూ మెనూ ప్రకారం ప్రతి పాఠశాలలోని విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని తెలుపుతూ,. కుకింగ్ ఏజెన్సీ కి వంట చేసే విధానం పట్ల పలు సూచనలను ఎంఈఓ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, భద్రయ్య,శ్రీదేవి, మధ్యాహ్న భోజన వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలి

ప్రభుత్వం ఫీజు
నియంత్రణ కమిషన్ ఏర్పాటు చేయాలి
– ఎస్సీ విద్యార్థి సంఘం డిమాండ్
–రాష్ట్ర నాయకులు పంతం విజయేందర్, వెలిశాల శ్యామ్

తొర్రూర్,జూన్ 11(వుదయం ప్రతినిధి): ప్రవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడీని ప్రభుత్వం అరికట్టాలని డివిజన్ కేంద్రంలో ఎస్సీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎస్సి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతం విజయేందర్, రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపార వస్తువుగా మార్చుకొని అధిక ఫీజులను వసూలు చేస్తున్నారని ఈ వసూళ్లపై ప్రభుత్వ అధికారులు మౌనం వహిస్తున్నారని అన్నారు. ఫీజు నియంత్రణపై అధికారులు చర్యలు తీసుకోలేకపోవడం వల్ల ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ చేస్తున్నారని పాఠ్యపుస్తకాల పేరుతో నోట్ బుక్స్ పాఠశాలలోనే అమ్ముతూ వ్యాపార దందా చేస్తున్నారు.ఈ ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రయివేట్ పాఠశాలపై ఫీజు నియంత్రణ కమిషన్ ఏర్పాటు చేసి




నిర్దిష్టమైన ఫీజు మెనూ పెట్టాలని కోరారు.పాఠశాలలో పుస్తకాలు, నోట్ బుక్స్ స్టేషనరీ అమ్మకాలను పూర్తిగా అరికట్టాలని పాఠశాలలను పుస్తకాలు అమ్మే పాఠశాలలను వెంటనే సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, శ్రీనివాస్, నవీన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై దాడులను తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ నేత తక్కెళ్ళపల్లి రవీందర్రావు.



వరంగల్ జిల్లా నర్సంపేట జూన్ 11.నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన జీపీఓ నరసింహస్వామిపై జరిగిన దాడిని బీఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ తక్కల్లపల్లి రవీందర్ రావు తీవ్రంగా ఖండించారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గ వ్యాప్తంగా అధికార పార్టీ నాయకులు నిబంధనలకు విరుద్ధంగా అధికారులను బెదిరించి అక్రమ మట్టి దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులపై ఒత్తిడి తెచ్చి అనుమతులు పొందుతూ అక్రమంగా మట్టి తరలింపులు కొనసాగిస్తున్నారని విమర్శించారు. నిబంధనలు పాటించాలని కోరిన అధికారులపై దాడులకు దిగడం ఆందోళనకరమని పేర్కొన్నారు. అధికారులకే రక్షణ లేని పరిస్థితి ఏర్పడితే సాధారణ ప్రజల భద్రత ఎలా ఉంటుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. మాదన్నపేట గ్రామ జీపీఓ నరసింహస్వామిపై దాడి చేసిన బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, ఇంజినీరింగ్, పోలీసు శాఖల ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించి, భవిష్యత్తులో అధికారుల భద్రతకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. నర్సంపేట నియోజకవర్గంలో రోజురోజుకు పెరుగుతున్న మట్టి మాఫియా కార్యకలాపాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైతే, బీఆర్ఎస్ పార్టీ ప్రత్యక్ష ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు.

# రెవెన్యూ సిబ్బందిపై దాడి కలకలం

*అక్రమ మట్టి తరలింపును అడ్డుకున్నందుకు విచక్షణారహిత దాడి*



వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి జూన్ 11. నర్సంపేట పట్టణ పరిధిలోని మాదన్నపేట చెరువులో అక్రమంగా మట్టి (మొరం) తరలింపును అడ్డుకున్న రెవెన్యూ సిబ్బందిపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. సమాచారం ప్రకారం, నర్సంపేట ఎమ్మార్వో ఆదేశాల మేరకు జీపీఓ నరసింహస్వామి మరో ఉద్యోగితో కలిసి మాదన్నపేట చెరువు ప్రాంతానికి వెళ్లారు. అక్కడ అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిని గుర్తించి, సంబంధిత అనుమతులు లేవని, వెంటనే పనులు నిలిపివేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో ఆగ్రహానికి గురైన అక్రమ మట్టి దందా నిర్వాహకులు రెవెన్యూ అధికారులతో వాగ్వాదానికి దిగినట్లు తెలుస్తోంది. అనంతరం బుధవారం రాత్రి ఇద్దరు ఉద్యోగులపై విచక్షణారహితంగా దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో రెవెన్యూ సిబ్బంది గాయపడగా, అక్కడి నుంచి బయటపడి నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. గాయపడిన సిబ్బందిని వైద్య పరీక్షల నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులపై దాడి జరగడం పట్ల రెవెన్యూ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ మట్టి తరలింపును అడ్డుకునేందుకు వెళ్లిన అధికారులపైనే దాడి జరగడం చట్టవ్యతిరేక చర్య అని పేర్కొంటూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# విధి నిర్వహణలో ఆలసత్వం వహిస్తే చర్యలు తప్పవు: సీపీ సన్‌ప్రీత్ సింగ్



వరంగల్ క్రైం, జూన్ 11 (వుదయం ప్రతినిధి) : విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ (సీపీ) సన్‌ప్రీత్ సింగ్ అధికారులను హెచ్చరించారు. గురువారం కిట్స్ కళాశాల సమావేశ ప్రాంగణంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.?ఈ సమావేశంలో తొలిసారిగా 'జజుచీూ అప్లికేషన్ 2.0' ద్వారా కమిషనరేట్ పరిధిలోని పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలపై సీపీ ఆన్‌లైన్ విధానంలో సమీక్ష జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు.
?సమీక్షా సమావేశంలో సీపీ ముఖ్య ఆదేశాలు ఇచ్చారు.
?రౌడీ షీటర్లపై నిఘా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లను స్టేషన్ అధికారులు వ్యక్తిగతంగా వెళ్లి తనిఖీ చేయాలి. విద్యాసంస్థల పరిసరాల్లో (100 మీటర్ల పరిధిలో) ఎలాంటి పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.?స్కూల్ బస్సుల తనిఖీలతో పాటు నూతన విద్యా సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థుల భద్రత దృష్ట్యా స్కూల్ బస్సుల ఫిట్‌నెస్, స్థితిగతులను స్థానిక పోలీసులు వ్యక్తిగతంగా తనిఖీ చేయాలి.
?నేపాల్ పౌరుల వివరాల సేకరణ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఘటనల నేపథ్యంలో, నగరంలో నివసిస్తున్న, ఇళ్లల్లో పని చేస్తున్న నేపాల్ దేశస్థుల వివరాలను సేకరించాలి.
?కేసుల త్వరితగతిన పరిష్కారం కోసం రాబోయే లోక్ అదాలత్ ద్వారా పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయడంతో పాటు, పెండింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను త్వరగా ముగించాలి.
ఈ సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, అడిషనల్ డీసీపీలు రవి, బాలస్వామి, ప్రభాకర్ రావు, సురేష్ కుమార్, అలాగే ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, సబ్-ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# 14వ వార్డులో సొంత ఖర్చులతో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు.



పరకాల జూన్ 11 (వుదయం ప్రతినిధి): పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక కౌన్సిలర్ కొక్కిరాల దీప్తి రాకేష్‌రావు సొంత ఖర్చులతో ముందస్తు పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.
ఈ సందర్భంగా జేసీబీ (జీజదీ) యంత్రాన్ని ఏర్పాటు చేసి వార్డులోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించారు. లోతట్టు ప్రాంతాల్లో పేరుకుపోయిన మురికి, డ్రైనేజీల్లోని వ్యర్థాలు, పిచ్చి మొక్కలు మరియు చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు.
వర్షపు నీరు నిల్వ ఉండకుండా, దోమల వ్యాప్తి జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ పనులు చేపట్టినట్లు కౌన్సిలర్ కొక్కిరాల దీప్తి రాకేష్‌రావు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రమైన వాతావరణం కోసం తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భగవాన్‌రెడ్డి, వార్డు అధ్యక్షుడు బండి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. :::

# పటిష్ట ప్రణాళికతో 'పరకాల మహిళా డెయిరీ'ని విజయవంతం చేయాలి

-- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి
**మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యం ?రైతులకు సకాలంలో చెల్లింపులు, బీమా సౌకర్యం**
**కలెక్టర్లతో కలిసి ఎమ్మెల్యే రేవూరి సమన్వయ సమీక్ష**

హనుమకొండ, జూన్ 11 (వుదయం జిల్లా ప్రతినిధి) : పటిష్ట ప్రణాళిక, సమర్థవంతమైన నిర్వహణతో పరకాల మహిళా డెయిరీని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ కలెక్టరేట్‌లో డెయిరీ పనుల పురోగతి, మార్కెటింగ్ వ్యూహాలపై హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమన్వయ సమావేశం నిర్వహించారు.
?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ఈ డెయిరీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డెయిరీ విజయానికి పాల సేకరణ, ఉత్పత్తి, నాణ్యత, మార్కెటింగ్ అనే నాలుగు అంశాలు కీలకమని పేర్కొన్నారు.
?ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.
?రైతులకు సకాలంలో చెల్లింపులు, డెయిరీకి పాలు సరఫరా చేసే రైతులకు వారం లేదా పది రోజుల వ్యవధిలోనే చెల్లింపులు జరిగేలా కార్యాచరణ రూపొందించాలి.



రైతులకు బోనస్, గ్రూప్ ఇన్సూరెన్స్, పశు బీమా వంటి సంక్షేమ పథకాలను వర్తింపజేయాలి.
? నాణ్యతలో రాజీ పడకుండా, మార్కెట్లో పోటీని తట్టుకునేలా సమర్థవంతమైన బ్రాండింగ్, విస్తృత ప్రచారం చేపట్టాలి.
?డేటా వర్గీకరణ, పాలు సరఫరా చేసే రైతుల వివరాలను లీటర్ల వారీగా వర్గీకరించి సమగ్ర డేటా సిద్ధం చేయాలి.
?బ్యాంకు ఖాతాలు, ఎఫ్‌పీసీ (ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ) బ్యాంకు ఖాతాను వెంటనే ప్రారంభించి, సభ్యుల వాటాధనం, సభ్యత్వ రుసుములను అందులో జమ చేయాలి.
?ఈ సమావేశంలో మెప్మా పీడీ రాజేశ్వర్‌రావు, అదనపు డీఆర్‌డీఓ వెంకటేశ్వర్లు, డెయిరీ జీఎం కృష్ణ, డీపీఎం సరిత తదితర అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయండంటే అబండాలు వేస్తారా

**దమ్ముంటే పెండింగ్ అభివృద్ధి పనులను పూర్తిచేయండి.**



జయశంకర్ భూపాలపల్లి జూన్ 11(వుదయం జిల్లా ప్రతినిధి) భూపాలపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని అడిగితే సమాధానం చెప్పాల్సింది పోయి అబండాలు వేస్తారా బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ హరీష్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు సెగ్గం సిద్దు అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అర్బన్ మాజీ అధ్యక్షుడు కట్కం జనార్ధన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఓ నాయకుడు సర్పంచిగా పనిచేసినప్పుడు చేసిన అరాచకాలు జంగేడు ప్రజలకు తెలియదా అని విమర్శించారు. భూపాలపల్లి జిల్లాలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది తమ నాయకుడు, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డినే అన్నారు. తమ నాయకుడు గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లి లో పెండింగ్లో ఉన్న పనులను విలేకరుల సమావేశం ద్వారా జనాలకు తెలియజేస్తే మీరెందుకు ఉలిక్కి పడుతున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తీసుకువచ్చిన నిధులు అభివృద్ధి పనులను గత 30 నెలలుగా ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. సి ఎస్ ఆర్ నిధులతో అంబేద్కర్ జంక్షన్ నుండి కేటీకేట్ లైన్ వరకు నాలుగు లైన్ల రోడ్డు తో పాటు సెంట్రల్ లైటింగ్కు నిధులు తీసుకువచ్చి పనులు ప్రారంభించి చేపిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కుట్రపూరితంగా ఆ పనులను ఎందుకు ఆపివేశారు తెలపాలని డిమాండ్ చేశారు. సుభాష్ కాలనీ నుండి గ్యాస్ గోదాం మీదుగా కేటీకే ఫైన్ లైన్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 1.25 కోట్ల నిధులు తీసుకువస్తే, ఆ పనులను ఎందుకు ఆపారో ప్రజలకు తెలపాలన్నారు. అంబేద్కర్ జంక్షన్ నుండి కృష్ణ కాలనీ వరకు 100 ఫీట్ల వెడల్పుతో సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు తీసుకువచ్చి టెండర్ అయిన పనులను ఇప్పటివరకు ఎందుకు ప్రారంభించలేదు. ఎర్ర చెరువులో వారాంతపు సంత కూరగాయల మార్కెట్, ఆటో స్టాండ్, పండ్ల మార్కెట్ ఒకే దగ్గర ఉండాలని ఎర్ర చెరువు వద్ద సర్వే చేపిస్తే ఓ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వార్థానికి కోర్టులో వేస్తే పనులు ఆపి వేశారు అని ఆ పనులను ఇప్పటివరకు ప్రారంభించకపోవడంలో అర్థం ఏమిటో తెలపాలన్నారు. అభివృద్ధి పనులను చేయండని ప్రశ్నిస్తే అబండాలు వేయడమేనా కాంగ్రెస్ పార్టీ నైజాం అన్నారు. అభివృద్ధి చేయడం చేతకాకనే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు ఉనుక దంపుడు మాటలు మాట్లాడుతున్నారని దమ్ముంటే ఆపిన అభివృద్ధి పనులను చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వచ్చి 30 నెలలు పూర్తయినప్పటికీ మున్సిపాలిటీలో ఏమి అభివృద్ధి పనులు చేశారో ప్రజలకు చెప్పండి. ప్రతిపక్షాలు అడిగిన మాటలకు సమాధానం చెప్పాల్సిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు నోటికొచ్చిన విధంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు మీరేసిన శిలాఫలకాల పనులు ఎన్ని పూర్తయ్యాయో చెప్పే దమ్ముందా అని హెచ్చరించారు. మిల్లర్ల నుండి ఇసుక ట్రాక్టర్ల వద్ద కూడా ఒక్కో ట్రాక్టర్కు ఒక్కో రేటు ఫిక్స్ చేసుకొని అక్రమంగా వసూలు చేస్తున్నది ఎవరు ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన అభివృద్ధి ఏందయ్యా అంటే టిఆర్ఎస్ పార్టీ శిలాఫలకాలు పగలగొట్టడమే కాంగ్రెస్ చేసిన అభివృద్ధి అని విమర్శించారు. నగరాభివృద్ధికి తీసుకువచ్చిన 65 కోట్లు ఏమయ్యాయో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీబీజీకే ఎస్ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఉపాధ్యక్షుడు సమ్మయ్య, కౌన్సిలర్లు రాజు పటేల్, నరేందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రవికుమార్, పిల్లలమర్రి నారాయణ సదానందం కట్టా నరసింహ చారి జ్యోతుల వెంకన్న తిరుపతి మనోహర్ రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి జూన్ 11(వుదయం విలేకరి)నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా గర్భస్థ శిశువుల లింగ నిర్ధారణను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో పీసీ పీఎన్‌డీటీ మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు అమలుపై వైద్య, పోలీస్, ఐఎంఏ, మాలి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీసీ పీఎన్‌డీటీ చట్టం మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్టు నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు అదేవిధంగా జిల్లాలోని అన్ని ప్రైవేట్ మరియు ప్రభుత్వ వైద్య సంస్థలు నమోదు ప్రక్రియను పూర్తి చేసి, చట్టపరమైన మార్గదర్శకాలను పాటించాలని ఆదేశించారు. వైద్య సేవలు ప్రజలకు నాణ్యంగా, పారదర్శకంగా అందించేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, ఐఎంఏ అధ్యక్షులు డా. కె.ఎస్. కిరణ్, మాలి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సదానందం, డిప్యూటీ వైద్యాధికారి డా. శ్రీదేవి, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


# 9వ వార్డు సమస్యల పరిష్కారానికి కమిషనర్‌కు వినతి కౌన్సిలర్ పూర్ణాచారి

పరకాల జూన్ 11(వుదయం ప్రతినిధి) పరకాల మున్సిపాలిటీ 9వ వార్డులోని దామెర చెరువు మత్తడి కాల్వలో పేరుకుపోయిన చెత్తాచెదారం, నిల్వ నీటి కారణంగా రానున్న వర్షాకాలంలో కలుషిత నీరు ప్రవహించే ప్రమాదం ఉందని స్థానిక వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కాల్వను వెంటనే శుభ్రపరచడంతో పాటు వార్డులోని రోడ్లు, డ్రైనేజీలను పరిశుభ్రం చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు పరకాల మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.



అలాగే 9వ వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నరేష్, బుర్ర వెంకటేశ్వర్లు, మోతే సారంగపాణి, కుర్ర సురేష్ తదితర వార్డు ప్రజలు పాల్గొన్నారు...

## ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్.. మరింత కాస్ట్లీ!



యాపిల్ తయారు చేసే ఐఫోన్లకు ఉండే క్రేజే వేరు. కొత్త ఐఫోన్ వస్తుందంటే చాలు కొన్ని రోజుల ముందే ఆరా తీస్తుంటారు. కొత్తగా మార్కెట్‌లోకి వస్తే క్యూ కట్టి మరీ కొనేస్తారు. యాపిల్ గతేడాది తెచ్చిన ఐఫోన్ 17 సిరీస్‌కూ మంచి స్పందన లభించింది. మరీ ముఖ్యంగా నారింజ రంగులో తీసుకొచ్చిన ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ ఓ దశలో బుకింగ్‌లూ నిలిపివేయాల్సి వచ్చింది. ఈ ఏడాది 18 ప్రో మ్యాక్స్ రాబోతోంది. ఈ మొబైల్ కోసం ఎదురుచూస్తున్న యాపిల్ ప్రియులకు షాక్. ఐఫోన్ 17 ప్రో మాక్స్‌తో పోలిస్తే 18 ప్రో మాక్స్ ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. ఈసారి ప్రో మ్యాక్స్‌లో ఆ స్థాయిలో అప్‌గ్రేడ్‌లు ఉండటం, ఉత్పత్తి ఖర్చులు పెరిగిన నేపథ్యంలో యాపిల్ భారీ స్థాయిలో దీని ధరలు పెంచనున్నట్లు టెక్ నిపుణులు చెబుతున్నారు.




# దిగివస్తున్న బంగారం - వెండి ధరలు



బంగారం, వెండి ధరల్లో బుధవారం ఒక్కసారిగా కుదుపు ఏర్పడింది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు (31.10 గ్రాముల) మేలిమి బంగారం ధర 150 డాలర్లు తగ్గి 4110 డాలర్లకు చేరడంతో.. హైదరాబాద్ బులియన్ విపణిలో బుధవారం రాత్రి 11.30 గంటల సమయానికి 10 గ్రాముల మేలిమి (24 క్యారెట్ల) బంగారం ధర రూ.1,50,400కు చేరింది. కిలో వెండి ధర రూ.2,42,000 కు దిగి వచ్చింది. మంగళవారం 10 గ్రాముల బంగారం ధర రూ.1,56,900, కిలో వెండి ధర రూ.2,51,480 కావడం గమనార్హం. అంటే 10 గ్రాముల బంగారం ధర రూ.6,000 కు పైగా, కిలో వెండి ధర రూ.9,500 తగ్గింది. ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నందున, సమీపకాలంలో బంగారం, వెండి ధరలు మరికొంత తగ్గే వీలుందని బులియన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధర మళ్లీ పెరగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం.. అధిక ద్రవ్యోల్బణంలోనూ ఉద్యోగ నియామకాలు అంచనాలకు మించడంతో అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గవనే భావనలు పెరిగాయి. ఫలితంగా అంతర్జాతీయ విపణిలో బంగారం ధరలు 11 వారాల కనిష్ఠస్థాయికి చేరాయని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. మార్చిలో ఔన్సు బంగారం ధర 5400 డాలర్లు కాగా, ఇప్పటికి 1400 డాలర్లు క్షీణించింది. డాలర్ బలోపేతం అయితే, ఇతర కరెన్సీలు వినియోగించే వారికి బంగారం కొనడం భారంగా మారుతుంది. ముడిచమురు ధర పెరిగినప్పుడూ, పసిడిపైకి పెట్టుబడులు తగ్గుతుంటాయి.

# గోల్డ్ ఈటీఎఫ్‌ల నుంచీ పెట్టుబడులు వెనక్కి

దేశీయ మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ మేలో కాస్త నెమ్మదించింది. అంతర్జాతీయ అనిశ్చితి, ముడి చమురు ధరల పెరుగుదల, స్టాక్‌మార్కెట్ అస్థిరత నేపథ్యంలో, గత నెలలో ఈక్విటీ ఫండ్లలోకి నికర పెట్టుబడులు ఏడాది కాలంలోనే కనిష్ఠమైన రూ.22,908 కోట్లుగా నమోదయ్యాయి. ఏప్రిల్ నెలలో వచ్చిన రూ.38,440 కోట్లతో పోలిస్తే ఇవి 40% తక్కువ. గత 13 నెలలుగా వరుసగా పెట్టుబడులను ఆకర్షిస్తున్న పసిడి ఈటీఎఫ్‌ల నుంచీ మే నెలలో రూ.725 కోట్ల పెట్టుబడులు వెనక్కి వెళ్లాయని భారతీయ మ్యూచువల్ ఫండ్ల సంఘం (యాంఫీ) వెల్లడించిన గణాంకాలు



వెల్లడించాయి. ఈ నివేదిక ప్రకారం.. పరిశ్రమ నిర్వహణలోని నికర ఆస్తుల విలువ మే ఆఖరుకు రూ.81,58,341.65 కోట్లుగా ఉంది. ఏప్రిల్ చివరిలో ఈ మొత్తం రూ.81,92,387.69 కోట్లు. అయితే మదుపరుల భాగస్వామ్యం పెరుగుతోంది. మొత్తం పోర్ట్‌ఫోలియోల సంఖ్య 27.65 కోట్లకు చేరింది. మేలో 12.56 లక్షల కొత్త ఫోలియోలు జతయ్యాయి. క్రమానుగత పెట్టుబడి విధానం (సిప్)లో మేలో రూ.30,953.83 కోట్లు వచ్చాయి. ఏప్రిల్‌లో ఈ మొత్తం రూ.31,115 కోట్లుగా ఉంది. సిప్ ద్వారా నిర్వహిస్తున్న ఆస్తుల విలువ రూ.17.12 లక్షల కోట్లకు చేరి, మొత్తం పరిశ్రమ ఆస్తుల్లో 21 శాతంగా ఉంది. గత నెలలో సిప్ ఖాతాల సంఖ్య 9.64 కోట్లుగా నమోదైంది. పసిడి ఈటీఎఫ్‌ల నుంచి 2025 ఏప్రిల్ తర్వాత తొలిసారిగా రూ.725 కోట్ల పెట్టుబడులు నికరంగా వెనక్కి వెళ్లాయి. బంగారం ధరలు మళ్లీ పెరిగినందున, మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం, ప్రభుత్వం బంగారం కొనుగోళ్లపై చేసిన విజ్ఞప్తులు ప్రభావం చూపినట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు. గోల్డ్ ఈటీఎఫ్‌ల నిర్వహణ ఆస్తుల విలువ ఏప్రిల్ చివరిలో రూ.1,78,110 కోట్లుగా ఉండగా, మే చివరికి రూ.1,84,571 కోట్లకు పెరిగింది. ఫ్లెకీ క్యాప్ ఫండ్లలోకి రూ.5,175 కోట్లు, స్మాల్ క్యాప్‌లోకి రూ.4,945 కోట్లు, మిడ్ క్యాప్‌లోకి రూ.4,385 కోట్లు, లార్జ్ క్యాప్ ఫండ్లలోకి రూ.1,593 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. డివిడెండ్ ఈల్డ్ ఫండ్లు, ఈఎల్ఎస్ఎస్ పథకాల నుంచి పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి.

# మైక్రోసాఫ్ట్ గేమింగ్ ప్లాట్‌ఫామ్ ఎక్స్‌బాక్స్‌లో ఉద్యోగాల కోత




టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ గేమింగ్ విభాగం ఎక్స్‌బాక్స్ రానున్న రోజుల్లో మరిన్ని లేఆఫ్‌లు ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వ్యాపారం లాభదాయకంగా లేదని, పూర్తిస్థాయిలో మార్పులు అవసరమని సీఈఓ ఆశాశర్మ (Asha Sharma) భావిస్తోన్న నేపథ్యంలో అంతర్జాతీయ మీడియాలో ఉద్యోగుల తొలగింపు వార్తలు వచ్చాయి. ఐదేళ్ల కాలంలో కంటెంట్, ప్లాట్‌ఫామ్‌పై 20 బిలియన్ డాలర్లు వెచ్చించగా.. ఆదాయం మాత్రం ఆ స్థాయిలో లేదు. ఈ విషయాన్ని ఉద్యోగులకు పంపిన మెమోలో కంపెనీ వెల్లడించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వచ్చే జూన్ 30తో ముగిసే ఆర్థిక సంవత్సరం తర్వాత తొలగింపులు చేపట్టాలని యోచిస్తోంది. అయితే ఎంతమందిపై వేటు పడుతుందో తెలియాల్సిఉంది. కాగా.. గతేడాది మైక్రోసాఫ్ట్ 9వేల మందికి లేఆఫ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఎక్స్‌బాక్స్‌లో పలువురు ఉద్యోగాలను కోల్పోయారు. కాగా.. ఈ ఏడాది ప్రారంభంలో ఆశాశర్మ ఎక్స్‌బాక్స్‌కు సీఈఓగా నియమితులయ్యారు. మైక్రోసాఫ్ట్ గేమింగ్ ఆదాయ వృద్ధి మందగించడం, గేమింగ్ కంటెంట్ కోసం ప్రపంచ మార్కెట్‌లో తీవ్రమైన పోటీ వంటి సవాళ్లు ఉన్న సమయంలో ఆమె ఆ బాధ్యతలు స్వీకరించడం గమనార్హం. ప్రస్తుతం ఆమె సంస్థలు భారీ మార్పులకు శ్రీకారం చుట్టారు.

# ఆంథ్రోపిక్‌తో టీసీఎస్ జట్టు..




ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (TCS) అంతర్జాతీయ దిగ్గజ ఏఐ సంస్థ ఆంథ్రోపిక్‌తో జట్టు కట్టింది. వ్యాపారాల్లో ఏఐ వినియోగాన్ని వేగవంతం చేయడం, సమర్థమైన ఏఐ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ఇరు కంపెనీలూ ఓ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇందులోభాగంగా టీసీఎస్ ఒక ప్రత్యేకమైన వ్యాపార విభాగాన్ని ఏర్పాటుచేస్తుంది. తమ సంస్థలోని ఇంజినీరింగ్, ఫైనాన్స్, లీగల్, మార్కెటింగ్, సేల్స్ విభాగాలకు చెందిన 50 వేల మంది ఉద్యోగులకు ఆంథ్రోపిక్ 'క్లాడ్' టూల్స్‌ను అందించనుంది. ఈ భాగస్వామ్యం ఆర్థిక సేవలు, హెల్త్‌కేర్, ఏవియేషన్, టెలికాం, మెడ్‌టెక్ వంటి కీలక రంగాలకు అవసరమైన కస్టమ్ ఏఐ ఉత్పత్తులను ఈ రెండు సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేసి మార్కెట్‌లోకి తీసుకొస్తాయి. క్లయింట్ సేవలు, వ్యాపార నిర్వహణ పనులను ఆటోమేటిక్‌గా చేసి, ఉత్పాదకతను పెంచేందుకు క్లాడ్ ఏఐని ఉపయోగిస్తారు. భారత్‌తో కలిసి పనిచేసే విషయంలో ఆంథ్రోపిక్ కట్టుబడి ఉందని టీసీఎస్‌తో భాగస్వామ్యం నిరూపిస్తోందని ఆంథ్రోపిక్ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ ఆరియో అమోడోయ్ పేర్కొన్నారు. కస్టమర్ల ఉత్పాదకతను పెంచేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందని టీసీఎస్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ కె.కృతివాసన్ పేర్కొన్నారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు నెలకొనడంతో రోజంతా సూచీలు ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. ముఖ్యంగా ఐటీ రంగ షేర్లలో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. సెన్సెక్స్ 150.63 పాయింట్ల నష్టంతో 73,832.55 వద్ద ముగిసింది. నిఫ్టీ 53.35 పాయింట్ల నష్టంతో 23,161.60 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.75గా ఉంది. సెన్సెక్స్ ఉదయం 73,615.99 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,983.18) నష్టాల్లో ప్రారంభమైంది. మధ్యాహ్నం కాసేపు లాభాల్లోకి వెళ్లింది. ఆ సమయంలో 74,394.34 వద్ద గరిష్ఠాన్ని తాకింది. కాసేపటికే మళ్లీ నష్టాల్లోకి జారుకుని 73,832.55 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్ షేర్లు నష్టపోయాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 92 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 4092 డాలర్ల వద్ద కొనసాగుతోంది.




## మా ఆయనకు కోచ్‌గా ప్రమోషన్ ఇచ్చా: పీవీ సింధు పోస్టు



పీవీ సింధు భర్త వెంకట దత్తసాయి కాసేపు కోచ్‌గా మారారు. వృత్తిరీత్యా ఆయన స్పోర్ట్స్ డేటా సైంటిస్ట్. కానీ, సింధు కోసం కొద్దిసేపు కోచ్‌గా మారి తన భార్యకు మనోధైర్యం కల్పించారు. ఇదే మాటను పీవీ సింధు తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది. ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ 500 టోర్నీలో ఆమె రెండో రౌండ్‌లో మరో భారత షట్లర్ ఇషారాణి బారువాపై 22-20, 21-12 తేడాతో విజయం సాధించింది. ఈ సందర్భంగా తనకు ఎదురైన అనుభవాన్ని సింధు తెలియజేసింది. "నాకు ఉదయం నుంచి ఒంట్లో అంతగా బాగోలేదు. నొప్పితో బాధపడుతున్నా. ఆ సమయంలో భావోద్వేగమైన మద్దతు అవసరం అనిపించింది. నాకు తెలిసిన వారిలో అత్యంత గొప్ప ఎనలిస్ట్‌ను పిలిచాను. మా ఇద్దరికి ఒకరే కోచ్. నేను కోచ్‌ను పిలిచి ఇషాను ఇబ్బందిపెట్టాలని అనుకోలేదు. దీంతో నా భర్త దత్తసాయికి ప్రమోషన్ ఇచ్చి.. ఆయనను కోచ్‌గా పరిచయం చేశా. నిజం చెప్పాలంటే.. నాకు వద్దు బాబోయ్ అనేంతగా బాగా ప్రోత్సహించారు (నవ్వుతున్న ఎమోజీలు).

# ఆసీస్ జట్టులోకి నిఖిల్ చౌధరీ..



బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్ కోసం ఆస్ట్రేలియా తన స్క్వాడ్‌ను ప్రకటించింది. ఇందులో కొత్తేం ఉందంటారా? ఓ అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌కు ఆసీస్ మేనేజ్‌మెంట్ అవకాశం కల్పించడం గమనార్హం. 30 ఏళ్ల నిఖిల్ చౌధరీని ఆసీస్ ఎంపిక చేసింది. ట్రావిస్ హెడ్ వ్యక్తిగత కారణాలతో సెలవు తీసుకున్నాడు. అతడి స్థానంలో నిక్కీకి క్రికెట్ ఆస్ట్రేలియా అవకాశం ఇచ్చింది. బంగ్లాదేశ్‌తో ఆసీస్ మూడు టీ20ల సిరీస్‌ను ఆడనుంది. నిఖిల్ చౌధరీ 1996లో భారత్‌లోనే పుట్టాడు. ఇక్కడి దేశవాళీలోనూ ఆడాడు. పదేళ్ల కిందటే అతడి కుటుంబం ఆస్ట్రేలియాలో స్థిరపడింది. ఈ క్రమంలో నిక్కీ అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. 1964 తర్వాత భారత్‌లో జన్మించి.. ఆస్ట్రేలియా జట్టుకు ఎంపికైన తొలి క్రికెటర్‌గా అవతరించాడు. గత బిగ్‌బాష్ లీగ్‌లో హోబర్ట్ హరికేన్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. స్పిన్ ఆల్‌రౌండర్ అయిన నిక్కీ.. గత ఐపీఎల్‌లోనూ దిల్లీ క్యాపిటల్స్ జట్టులో సభ్యుడు. నిఖిల్ చౌధరీ పంజాబ్ తరఫున దేశవాళీ క్రికెట్ కూడా ఆడాడు. ప్రస్తుత భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, డ్యాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మతో డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకొన్నాడు. హర్భజన్ సింగ్ మార్గదర్శకంలోనూ ట్రైనింగ్ అయ్యాడు. దిల్లీలో పుట్టినప్పటికీ.. అతడు దేశవాళీ క్రికెట్‌లో పంజాబ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. అటు బ్యాటర్‌గా.. ఇటు స్పిన్నర్‌గా నాణ్యమైన ఆటతీరు ప్రదర్శించాడు. ఇక బిగ్‌బాష్ లీగ్‌లో 32 మ్యాచులు ఆడిన అతడు 693 పరుగులు చేశాడు. తొమ్మిది వికెట్లు పడగొట్టాడు.

# చెలరేగిన భారత బ్యాటర్లు..



ముక్కోణపు సిరీస్‌లో భారత్ A బ్యాటర్లు అదరగొట్టేస్తున్నారు. తాజాగా అఫ్గాన్ Aతో జరుగుతున్న మ్యాచ్‌లో భారీ లక్ష్యం నిర్దేశించారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియా 49 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 349 పరుగులు చేసింది. మధ్యలో వర్షం కారణంగా ఆటను ఒక్క ఓవర్ కుదించడం జరిగింది. ప్రభ్ సిమ్రన్ సింగ్ (84), రుతురాజ్ గైక్వాడ్ (66), తిలక్ వర్మ (66) హాఫ్ సెంచరీలు సాధించారు. అఫ్గాన్ బౌలర్లలో అబ్దుల్లా 5, సాఫి 3, ఇమ్రాన్ ఒక వికెట్ తీశారు. శ్రీలంకపై త్వరగానే పెవిలియన్‌కు చేరిన వైభవ్ సూర్యవంశీ ఈసారి మాత్రం వెనుకడుగు వేయలేదు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడటం మొదలు పెట్టాడు. అయితే, సిక్స్‌లు లేకుండా కేవలం ఫోర్లతోనే ఇన్నింగ్స్‌ను ఆడటం గమనార్హం. 22 బంతుల్లోనే 44 పరుగులు సాధించాడు. మరోవైపు ప్రభ్ నిలకడగా ఆడుతూనే అప్పుడప్పుడు దూకుడు ప్రదర్శించాడు. ప్రియాంశ్ ఆర్య (8) త్వరగానే పెవిలియన్‌కు చేరాడు. కానీ, రుతురాజ్ - తిలక్ వర్మ మాత్రం చెలరేగిపోయారు. నిలకడగా ఆడుతూనే పరుగులు రాబట్టారు. ఈ క్రమంలో అర్ధశతకాలు నమోదు చేశారు. ఆఖర్లో సూర్యాంశ్ షెడ్గే (40), అనుకుల్ రాయ్ (16★) వేగంగా ఆడారు. కానీ, స్వల్ప వ్యవధిలో వికెట్లను కోల్పోవడంతో భారత్ 350+ మార్క్‌ను అందుకోలేకపోయింది.

# ఒక్క పాయింట్ తగ్గింది.. అయినా, భారత్‌దే టాప్ ర్యాంక్



వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్‌దే అగ్రస్థానం. తాజాగా ఐసీసీ వార్షిక ర్యాంకులను విడుదల చేసింది. అయితే, గతంతో పోలిస్తే ఒక్క పాయింట్ కోల్పోయిన టీమ్‌ఇండియా.. టాప్ ర్యాంక్‌ను మాత్రం వదల్లేదు. ప్రస్తుతం భారత్ ఖాతాలో 118 పాయింట్లు ఉన్నాయి. ఇక న్యూజిలాండ్ (113), ఆస్ట్రేలియా (103) తర్వాత స్థానాల్లో నిలిచాయి. గత వరల్డ్ కప్ విజేత అయిన ఆసీస్ ఆరు పాయింట్లను కోల్పోవడం గమనార్హం. టాప్-10లో కేవలం దక్షిణాఫ్రికా (102), పాకిస్థాన్ (98) ప్లేస్‌లు మాత్రమే మారాయి. రెండు పాయింట్లను సాధించిన సఫారీ జట్టు నాలుగో ప్లేస్‌కు చేరుకుంది. రెండు పాయింట్లను చేజార్చుకొని పాక్ ఐదో స్థానానికి పడిపోయింది. వచ్చే వన్డే ప్రపంచ కప్ నాటికి టాప్-8 టీమ్‌లకు నేరుగా అర్హత లభించనుంది. పురుషుల టీ20 ర్యాంకుల్లోనూ భారత్‌దే హవా. అందరికంటే ఎక్కువగా 275 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. రాబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ సిరీసుల్లో నిలకడ ప్రదర్శిస్తే చాలు. ఎందుకంటే టీమ్‌ఇండియా వెనక ఇంగ్లాండ్ (262), ఆస్ట్రేలియా (258) ఉన్నాయి. బంగ్లాదేశ్‌తో ఆసీస్ మూడు టీ20ల సిరీస్‌ను ఆడనుంది. ఇందులో క్లీన్‌స్వీప్ చేస్తే రెండో ర్యాంకుకు చేరే అవకాశం ఆసీస్‌కు ఉంటుంది. ఇక టెస్టుల్లో మాత్రం భారత్ (104) మూడో స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా (131), దక్షిణాఫ్రికా (119) టాప్-2లో కొనసాగుతున్నాయి.

# వైభవ్ సూర్యవంశీ హాఫ్ సెంచరీ మిస్

ముక్కోణపు సిరీస్‌లో భారత్ A తరఫున బరిలోకి దిగిన వైభవ్ సూర్యవంశీ రెండో మ్యాచ్‌లో మెరుగ్గా ఆడాడు. తొలి మ్యాచ్‌లో శ్రీలంకపై త్వరగా పెవిలియన్‌కు



చేరిన అతడు.. అఫ్గానిస్థాన్‌పై కాస్త దూకుడుగానే ఆడాడు. అయితే, హాఫ్ సెంచరీకి ఆరు పరుగుల దూరంలో పెవిలియన్‌కు చేరాడు. కేవలం 22 బంతుల్లోనే 44 పరుగులు చేసిన వైభవ్ అఫ్గాన్ A జట్టు బౌలర్ రహిమి బౌలింగ్‌లో కీపర్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఐపీఎల్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ. అలాంటి దూకుడైన ఆటగాడి నుంచి ఇప్పుడు అఫ్గాన్‌పై ఒక్క సిక్స్ రాకపోవడం గమనార్హం. తన 44 పరుగుల్లో 36 రన్స్ (9 ఫోర్లు) కేవలం ఫోర్ల రూపంలోనే వచ్చాయి. పరిస్థితులకు తగ్గట్టుగానే ఆడగలనని చాటిచెప్పాడు. కేవలం సిక్స్‌లు మాత్రమే కాదు.. ఫోర్లతోనూ స్కోరు బోర్డును నడిపించగలనని తన ఆటతో నిరూపించాడు. మరికొద్ది రోజుల్లో జాతీయ జట్టుకు ఆడనున్న క్రమంలో పరిణితి ప్రదర్శించడం అభిమానులను ఆకట్టుకుంది.

